# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్‌వారి 'బి' గ్రేడ్ పొందిన సంస్థ)

## విద్యాత్మక సమాచార సంపుటి : 2021-2022

# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

**(Accredited by National Assessment and Accreditation Council with Grade'B')**

## P R O S P E C T U S: 2021 – 2022


**లలితకళాక్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్- 500 004.**

ఫోన్స్ : 040-23230435, 040-23230641, ఫ్యాక్స్ : 040-23236045

## ముఖ్యమైన తేదీలు

U.G., P.G., Diploma & Certificates ప్రవేశ దరఖాస్తు వెల రూ.500/-.

ఎం.ఫిల్. & పిహెచ్.డి. ప్రవేశ దరఖాస్తు వెల రూ.600/-

ప్రవేశ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 11.10.2021

ఆలస్య రుసుము (రూ.100/-)తో ప్రవేశ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 21.10.2021

ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలసివుంటుంది.

**గమనిక :** ప్రవేశ పరీక్షల హాల్‌టిక్కెట్లను www.pstucet.org ద్వారా download చేసుకోవలసివుంటుంది. ప్రవేశ పరీక్ష వివరాలను మీ ఫోన్ కు సందేశం పంపడం జరుగుతుంది.

## పరీక్షాకేంద్రాలు

హైదరాబాద్, వరంగల్, రాజమండ్రి, శ్రీశైలం, కూచిపూడిల్లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయా ప్రాంగణాల్లోని ప్రోగ్రాంలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.

# ఆచార్య తంగెడ కిషన్ రావు

## ఉపాధ్యక్షులు

ఆచార్య భట్టు రమేష్

రిజిస్ట్రార్

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | పరిచయం | 7 |
| 2. | విశ్వవిద్యాలయ లక్ష్యాలు | 8 |
| 3. | ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ | 9 |
| 4. | పీఠాలు, శాఖలు, కేంద్రాలు, అధ్యాపక వర్గం | 10 |
| 5. అదనపు బాధ్యతలు 15 | | |
| 6. | పీఠాలు , శాఖల వారీగా ప్రోగ్రామ్స్ వివరాలు | 16 |
| 7. | కోర్సుల కాలవ్యవధి, సీట్లు, అర్హతల వివరాలు | 20 |
| 8. | ప్రవేశ పద్ధతి | 26 |
| 9. | దరఖాస్తు చేసుకునే పద్ధతి | 28 |
| 10. | ఫీజుల వివరాలు | 29 |
| 11. | హాజరు శాతం | 33 |
| 12. | ఉత్తీర్ణతా శ్రేణుల వివరాలు | 33 |
| 13. | నిలుపుదల (డిటెన్షన్) | 34 |
| 14. | మెరుగుదల (ఇంప్రూవ్‌మెంట్) | 34 |
| 15. | వేధించడం (ర్యాగింగ్) | 35 |
| 16. | పునఃప్రవేశం (రీ–అడ్మిషన్) | 35 |
| 17. | రిజర్వేషన్లు | 36 |
| 18. | అదనపు సీట్లు 36 | |
| 19. | ప్రవాసాంధ్రులకు సీట్ల కేటాయింపు | 37 |
| 20. | ఉపకార వేతనాలు | 37 |
| 21. యూనివర్సిటీ రీసెర్చ్ ఫెలోషిప్ | (U.R.F.) | 38 |
| 22. | విద్యార్థి వసతి గృహాలు | 38 |
| 23. | విశ్వవిద్యాలయ గ్రంథాలయం | 39 |

# 2021-22 విద్యాత్మక కాల పట్టిక (ACADEMIC CALENDAR)

| | | |
|---|---|---|
| 1. | Commencement of Classes for (II/III/IV Year) Semester | 01.09.2021 |
| 2. | Last Date for payment of Tuition fee for M.A./M.P.A., B.F.A. courses/ Evening Courses (II, III & IV Years) | 30.09.2021 |
| 3. | Dassera Holidays | 15.10.2021to 19.10.2021 |
| 4. | Admission Process (To be completed) | 30.10.2021 |
| 5. | Commencement of Classes of Fresh batch (First Semester/Year) | 01.11.2021 |
| 6. | IIII Semester Exams | 06.12.2021 Onwards |
| 7. | IV Semester Commencement of Classes | 15.12.2021 |
| 8. | Sankranthi Holidays | 13.01.2022 to 16.01.2022 |
| 9. | I Semester Exams | 01.02.2022 Onwards |
| 10. | II Semester Commencement of Classes | 10.02.2022 |
| 11. | IV Semester Exams | 18.04.2022 Onwards |
| 12. | Last Date of Instruction | 10.05.2022 |
| 13. | Summer vacations | 11.05.2022 to 12.06.2022 |
| 14. | II Semester Exams | 15.06.2022 Onwards |

# 1.పరిచయం

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాదేశిక భాషల అభివృద్ధిపట్ల దృష్టి సారించాయి. 1985 డిశంబర్ 2 న దేశంలోనే రెండవ భాషా విశ్వవిద్యాలయంగా తెలుగు విశ్వవిద్యాలయ స్థాపన జరిగింది. బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణసేవ వంటి కార్యక్రమాల ద్వారా తెలుగు భాషని , సాహిత్యాన్ని, సంస్కృతిని, చరిత్రని పరిరక్షించుకోవడం , అభివృద్ధిపరచుకోవడం, వ్యాపింపచేయడం ధ్యేయంగా ఈ విశ్వవిద్యాలయం ఏర్పడింది. తెలుగు భాష , సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నతస్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం, తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగాను , బోధన భాషగానూ అభివృద్ధిపరచడం వంటివి ఈ విశ్వవిద్యాలయం ఏర్పరచుకున్న కొన్ని ముఖ్యలక్ష్యాలు. ఈ విశ్వవిద్యాలయం సుమారు 30 సబ్జెక్టులలో 52 సర్టిఫికెట్, డిప్లొమా, గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, రీసెర్చి కోర్సులను అందిస్తున్నది.

దేశంలోని విశ్వవిద్యాలయాలను , కళాశాలలను మదింపు చేసే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సభ్యుల బృందం 2019 మార్చి లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఇక్కడి విద్యాత్మక, పరిపాలనాపరమైన కార్యక్రమాల ను మదింపుచేసి 2019 మార్చిలో విశ్వవిద్యాలయానికి 'బి' గ్రేడును ప్రకటించింది.

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సభ్యుల సూచనలమేరకు ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత విద్యావిధానంలో ఉన్న 'ఛాయిస్ బేస్‌డ్ క్రెడిట్ సిస్టమ్ (సిబిసిఎస్) ను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అమలుపరుస్తున్నది. ఈ విధానంలో తనకు అభిరుచి ఉన్న, తన అభివృద్ధికి తోడ్పడతాయనుకునే కోర్సులను ఎంచుకునే స్వేచ్ఛ విద్యార్థికి ఉంటుంది. విద్యార్థి తను చేరిన సబ్జక్టులోని కోర్సులనే కాకుండా ఇతర శాఖలవారు అందిస్తున్న సబ్జక్టులలోని కోర్సులను కూడా పరిమిత సంఖ్యలో చేసే అవకాశం సిబిసిఎస్ లో ఉంటుంది. ఈ పద్ధతిలో విద్యార్థి చేసిన కోర్సులకు ప్రపంచంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో గుర్తింపు పెరుగుతుంది.

విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకతను పెంచడంకోసం అలాగే పనులను సులువుగా, శీఘ్రంగా చెయ్యడంకోసం ముఖ్యవిభాగాలైన ఆర్థిక, పరిపాలన, విద్యాత్మక, పరీక్షలు, దూరవిద్య వంటి వాటిని ఈ విద్యాసంవత్సరంలో కంప్యూటరైజ్ చేసే దిశగా విశ్వవిద్యాలయం చర్యలు చేపట్టింది.

విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ , సాయంకాలం కోర్సులు , దూరవిద్య కోర్సులు ఉన్నాయి. తెలుగు భాష , సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళల పట్ల ఆసక్తితో 2021-22 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సులలో చేరదలచుకున్న విద్యార్థులకు విశ్వవిద్యాలయం స్వాగతం పలుకుతోంది.

# 2. విశ్వవిద్యాలయ లక్ష్యాలు

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు వంటి అంశాల సర్వతోముఖ అభివృద్ధికోసం కింది లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు నిరంతరం కృషి సల్పుతున్నది.

1. తెలుగు భాష , సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం

2. తెలుగు భాషా సాహిత్య చరిత్ర , సంస్కృతులనూ, అందుకు సంబంధించిన విషయాలనూ అధ్యయనం చేయదలచిన భారతదేశంలోని వారికి, విదేశాల్లోని వారికి శిక్షణ ఇవ్వడం

3. కళలు, సంస్కృతి, సంగీతం, నాటకం, చిత్రలేఖనం, శిల్పకళ, జానపద విజ్ఞానం , జానపద కళలు, జ్యోతిషం, పురావస్తు శాస్త్రం , సాహిత్యం, వ్యాకరణం, భాషా శాస్త్రం , చరిత్ర, మతం, వేదాంతం, వైద్యం, ఇంజనీరింగు, విజ్ఞాన శాస్త్రాలు, హస్తకళలు మొదలైన వాటిల్లో ఉన్నత అధ్యయనానికీ, పరిశోధనకూ వీలు కల్పించడం

4. విశ్వవిద్యాలయ లక్ష్యాలకు అనుగుణమైన అవసరాల ప్రకారం తెలుగు పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువదించడం, ఇతర భాషల్లోని పుస్తకాలను తెలుగులోకి అనువదించడం

5. తెలుగుభాషకు, సంస్కృతికి, చరిత్రకు సంబంధించిన శిలాశాసనాలను అన్వేషించడం, వాటిని సంకలనం చేయడం, పరిశోధన ఆధారంగా వెల్లడైన అంశాలతో వాటిని ప్రచురించడం

6. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో తెలుగు మాట్లాడేవారు , ఇతర రాష్ట్రాల్లో , విదేశాల్లో నివసిస్తూ తెలుగు మాట్లాడేవారు, పరిశ్రమలు, ఇతర వృత్తులకు సంబంధించి ఉపయోగించే తెలుగు మాటలు , నుడికారం, వ్యావహారిక పదజాలం, కొత్తగా ఎప్పటికప్పుడు రూపొందే పదాలను సంకలనం చేయడం, ప్రచురించడం

7. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ప్రాచీన తెలుగు సాహిత్యంపై పరిశోధనలకు వీలు కల్పించడం

8. తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగానూ , బోధన భాషగానూ అభివృద్ధి పరచడం. భాషాభివృద్ధి గురించిన పరిశోధనకు సదుపాయాలు కలుగచేయడం , కార్యవిధానాలను నిర్ణయించడం, అందుకు తగిన పద్ధతులను రూపొందించడం.

# 3. ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్

దేశంలోని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను మదింపుచేసే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ సూచనలమేరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఈ విద్యాసంవత్సరం నుంచి ఎం.ఎ., ఎం.సి.జె. ప్రోగ్రామ్‌లలో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌ను అమలు పరుస్తున్నది. ఈ విద్యాసంవత్సరంలో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌ను పూర్తి స్థాయిలో కాకుండా అందులోని మౌలిక అంశాలను తీసుకొని ఆయా ప్రోగ్రామ్‌ల సిలబస్‌లను రూపొందించడం జరిగింది.

ఈ విధానం ద్వారా తనకు ఆసక్తి, అభిరుచి ఉన్న కోర్సులను, తన అభివృద్ధికి అవకాశం ఉంటుందని భావించే కోర్సులను ఎంపిక చేసుకొనే స్వేచ్ఛ విద్యార్థికి కల్పించడం జరుగుతుంది. విద్యార్థి తను చేరిన సబ్జక్టునుంచి మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయంలోని ఇతర శాఖలు అందించే సబ్జక్టులనుంచి కూడా కొన్ని కోర్సులను ఎంచుకొని చెయ్యవచ్చు.

2014–15 విద్యాసంవత్సరం నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే ఎం.ఎ., ఎం.పి.ఎ., ప్రోగ్రామ్‌లలో ప్రవేశపెట్టిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ కింది విధంగా ఉంటుంది.

1. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి అభ్యసిస్తున్న సబ్జక్టుకు సంబంధించిన ప్రోగ్రామ్‌నుంచి 5 కోర్సులు, ఇతర సబ్జక్టులనుంచి 1 కోర్సు కలిపి మొత్తం 6 కోర్సులను చదవవలసి ఉంటుంది.
2. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి ప్రవేశం పొందిన ప్రోగ్రామ్‌లో ఆయా శాఖలు 6 కోర్సులను బోధించడం జరుగుతుంది. మొదటి 4 కోర్సులు విద్యార్థులందరూ తప్పనిసరిగా తీసుకోవలసి ఉంటుంది. శాఖ ఆఫర్ చేస్తున్న 5, 6 కోర్సుల నుంచి ఏదైనా ఒక కోర్సును తన అభిరుచిమేరకు ఎంచుకొనే అవకాశం విద్యార్థికి ఉంటుంది. అంటే మొత్తంగా తన సబ్జక్టులో విద్యార్థి ఒక సెమిస్టర్‌లో 5 కోర్సులు తీసుకుంటాడు.
3. 6 వ కోర్సు తన సబ్జక్టుకు సంబంధించి కాకుండా ఇతర శాఖలు అందించే ఏదైనా కోర్సును విద్యార్థి తీసుకోవలసి ఉంటుంది.
4. ఈ విద్యాసంవత్సరంలో ఎం.ఎ., ఎం.పి.ఎ., ప్రోగ్రామ్ లలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులందరూ మొదటి సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ కంప్యూటర్ సెల్ ద్వారా అందించే 'కంప్యూటర్ అప్లికేషన్స్' కోర్సును తీసుకోవలసి ఉంటుంది.
5. రెండవ సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ భాషలు అనువాద అధ్యయన కేంద్రం ద్వారా అందించే 'కమ్యూనికేషన్ స్కిల్స్' కోర్సును తీసుకోవలసి ఉంటుంది.
6. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి మూడు కోర్సులు ఒక్కొక్కటి 4 క్రెడిట్‌లవి, రెండు కోర్సులు ఒక్కొక్కటి 3 క్రెడిట్‌లవి, ఒక కోర్సు రెండు క్రెడిట్‌లది కలిపి మొత్తం 20 క్రెడిట్‌లు సంపాదించుకోవలసి ఉంటుంది. సిద్ధాంతం కోర్సుకు ఒక క్రెడిట్‌కు వారంలో ఒక గంట బోధన ఉంటుంది.

# 4. పీఠాలు, శాఖలు, కేంద్రాలు, అధ్యాపక వర్గం

## హైదరాబాదు ప్రాంగణం

### భాషాభివృద్ధి పీఠం

**పీఠాధిపతి : ఆచార్య రెడ్డి శ్యామల** — **ప్రొఫెసర్**

**నిఘంటు నిర్మాణ శాఖ**

ఆచార్య వై. రెడ్డి శ్యామల. ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి. డిప్లొమా ఇన్ అప్లైడ్ లింగ్విస్టిక్స్ — ప్రొఫెసర్, శాఖాధిపతి

**భాషా శాస్త్ర శాఖ**

ఆచార్య వై. రెడ్డి శ్యామల — ప్రొఫెసర్, శాఖాధిపతి

### లలిత కళాపీఠం

**పీఠాధిపతి ఐ/సి : డా.కోట్ల హనుమంతరావు** — **అసోసియేట్ ప్రొఫెసర్**

**సంగీత శాఖ**

| | |
|---|---|
| డా ‖బి. రాధ. ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి |
| డా ‖ఓ. విజయ్. ఎం.ఎ., ఎం.ఫిల్. | అసిస్టెంట్ ప్రొఫెసర్ |
| శ్రీమతి ఎం. పద్మ. ఎం.ఎ. | ప్రాజెక్టు అసిస్టెంట్ |

**నృత్యశాఖ**

| | |
|---|---|
| డా ‖వనజా ఉదయ్. ఎం.ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి |
| డా ‖కె. రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ |
| డా.ఎన్. లింగయ్య. ఎం.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి. | ప్రాజెక్ట్ అసిస్టెంట్ (జానపదకళలశాఖలో పనిచేస్తున్నారు) |
| డా. విజయ్‌పాల్ పాత్‌లోత్. ఎం.ఎ., ఎం.బి.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. | ప్రాజెక్ట్ అసిస్టెంట్ |
| డా ‖ఆర్. సుధాకర్. ఎం.ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |
| డా.కె.సువర్చలాదేవి ఎం.ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |
| శ్రీ బి. రామారావు. ఎం.ఎ. | టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్) |
| శ్రీ ఆర్.వినోద్ కుమార్ | టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్) |
| శ్రీమతి జి.ఇందిర | టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్) |

### రంగస్థల కళల శాఖ

డా॥బి హెచ్. పద్మప్రియ. ఎం.పి.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

డా॥కె. హనుమంతరావు. ఎం.ఎ., ఎం.సి.జె., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

డా॥ఆంథోనీరాజ్, ఎం..ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ వి.వేణుగోపాలాచారి టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

### జానపద కళల శాఖ

డా.ఎన్. లింగయ్య. ఎం.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి. శాఖాధిపతి ఐ/సి, ప్రాజెక్టు అసిస్టెంట్

శ్రీ ఎ.గంగాధర్, ఎం.ఎ. టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

శ్రీ బి.పుల్లయ్య, ఎం.ఎ. టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

### శిల్పం–చిత్రలేఖన శాఖ

శ్రీ ఎం. వెంకటేశం. ఎం.ఎఫ్.ఎ., ఎం.ఫిల్. అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

శ్రీ కె. శ్రీనివాసాచారి. ఎం.ఎఫ్.ఎ., ఎం.ఫిల్. అసిస్టెంట్ ప్రొఫెసర్

శ్రీ పి.మహేష్, ఎం.ఎఫ్.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ జి.వెంకటేశ్వర్లు, ఎం.ఎఫ్.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ జి.ఎ స్.పాల్, ఎం.ఎఫ్.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ పి.ఇ.సి.సురేష్, ఎం.ఎఫ్.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ బి.వి.ఆర్.చారి, ఎం.ఎఫ్.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ ఎం.రాముడు టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

### తెలుగు సాహిత్య శాఖ

డా॥కె. రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. శాఖాధిపతి ఐ/సి, అసిస్టెంట్ ప్రొఫెసర్

డా॥ఎం. గీతావాణి. ఎం.ఎ., ఎం.ఇడి., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (సెలవులో ఉన్నారు)

### సంస్కృతి–పర్యాటక శాఖ

శ్రీ కె. శ్రీనివాసాచారి. ఎం.ఎఫ్.ఎ., ఎం.ఫిల్. అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

## సామాజిక తదితర శాస్త్రాల పీఠం

**పీఠాధిపతి ఐ/సి: ఆచార్య సి.మురళీకృష్ణ ప్రొఫెసర్**

### కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ

ఆచార్య సి.మురళీకృష్ణ. ఎం.కాం., ఎం.ఎల్.ఐ.ఎస్‌సి., పిహెచ్.డి. ప్రొఫెసర్, శాఖాధిపతి

### జ్యోతిష – వాస్తు శాఖ

ఆచార్య సి.మురళీకృష్ణ. ఎం.కాం., ఎం.ఎల్.ఐ.ఎస్‌సి., పిహెచ్.డి. ప్రొఫెసర్, శాఖాధిపతి

## తులనాత్మక అధ్యయన కేంద్రం

ఆచార్య వై. రెడ్డి శ్యామల. ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి. డిప్లొమా ఇన్ అప్లైడ్ లింగ్విస్టిక్స్ డైరెక్టర్ ఐ/సి

## భాషలు - అనువాద అధ్యయన కేంద్రం

ఆచార్య వై. రెడ్డి శ్యామల. ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి. డిప్లొమా ఇన్ అప్లైడ్ లింగ్విస్టిక్స్ డైరెక్టర్ ఐ/సి

## మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం

ఆచార్య వై. రెడ్డి శ్యామల. ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి. డిప్లొమా ఇన్ అప్లైడ్ లింగ్విస్టిక్స్ డైరెక్టర్ ఐ/సి

## కొమర్రాజు వెంకట లక్ష్మణరావు విజ్ఞాన సర్వస్వ కేంద్రం

ఆచార్య వై. రెడ్డి శ్యామల. ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి. డిప్లొమా ఇన్ అప్లైడ్ లింగ్విస్టిక్స్ డైరెక్టర్ ఐ/సి

## దూరవిద్యా కేంద్రం

ఆచార్య సి.మురళీకృష్ణ, ఎం.కాం., ఎం.ఎల్.ఐ.ఎస్‌సి., పిహెచ్.డి. డైరెక్టర్ ఐ/సి

శ్రీ టి. లక్ష్మయ్య, ఎం.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

## ప్రచురణల విభాగం

ఆచార్య భట్టు రమేష్. ఎం.ఎ., పిహెచ్.డి. డైరెక్టర్ ఐ/సి

## గ్రంథాలయం

డా॥పి. మల్లికార్జునరావు. ఎం.ఎ., ఎం.ఎల్.ఐ.ఎస్‌సి., పిహెచ్.డి., పి.జి.డి.ఎల్.ఎ.ఎన్. లైబ్రేరియన్ ఐ/సి, ఇన్ఫర్మేషన్ సైంటిస్ట్

## నన్నయ ప్రాంగణం – రాజమండ్రి

### సాహిత్య పీఠం

**పీఠాధిపతి ఐ/సి :** ఆచార్య భట్టు రమేష్. ఎం.ఎ., పిహెచ్.డి. ప్రొఫెసర్

**తెలుగు సాహిత్య అధ్యయన శాఖ**

డా. ఎం. గీతావాణి. ఎం.ఎ., ఎం.ఇడి., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (తాత్కాలిక బదిలీపై హైదరాబాద్‌లో ఉన్నారు.)

శ్రీ కె.వి.రామకృష్ణ, ఎం.ఎ., ఎం.ఫిల్. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

## పాల్కురికి సోమనాథ ప్రాంగణం – శ్రీశైలం

### చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం

**పీఠాధిపతి :** డా ||భూక్యా బాబూరావు. ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. ప్రొఫెసర్

**తెలుగువారి చరిత్ర, సంస్కృతి శాఖ**

డా ||భూక్యా బాబూరావు. ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. ప్రొఫెసర్, శాఖాధిపతి

డా ||ఇ.శోభన్ బాబు, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

డా ||డి.విశ్వనాథశాస్త్రి, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

**శాసన లేఖన శాఖ**

డా ||ఎమ్. శ్రీనివాసరావు. ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. శాఖాధిపతి

**పురావస్తు, వాస్తు కళల శాఖ**

డా ||ఎమ్. శ్రీనివాసరావు. ఎం.ఎ., ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

ఆచార్య భట్టు రమేష్. ఎం.ఎ., పిహెచ్.డి. ప్రొఫెసర్ (తాత్కాలిక బదిలీ పై వరంగల్‌లోని జానపద, గిరిజన విజ్ఞానపీఠంలో ఉన్నారు)

## పోతన ప్రాంగణం – వరంగల్లు

### జానపద గిరిజన విజ్ఞాన పీఠం

**పీఠాధిపతి ఐ/సి :** డా ||గడ్డం వెంకన్న. ఎం.ఎ., పిహెచ్.డి. **అసిస్టెంట్ ప్రొఫెసర్**

డా ||ఎ.మల్లికార్జున్, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

డా ||ఎస్.దామోదర్, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

డా ||సిహెచ్.రవికుమార్, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

డా ||బి.సురేష్, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ ఎ.గోపాలరెడ్డి, ఎం.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

**జానపద విజ్ఞాన అధ్యయన శాఖ**

డా ||గడ్డం వెంకన్న. ఎం.ఎ., పిహెచ్.డి. శాఖాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్

**గిరిజన అధ్యయన శాఖ**

ఆచార్య భట్టు రమేష్. ఎం.ఎ., పిహెచ్.డి. ప్రొఫెసర్, శాఖాధిపతి

## కూచిపూడి ప్రాంగణం

### శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం

డా ||వి. రామలింగశాస్త్రి. ఎం.ఎ., పిహెచ్.డి. ప్రిన్సిపాల్

డా ||వై. శ్రీనివాసులు, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

డా ||సిహెచ్.రవిబాలకృష్ణ, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీమతి వి.వి.డి.భవాని, ఎం.ఎ., ఎం.ఎ. టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

శ్రీ పి.హరనాథశాస్త్రి , ఎం.కాం. టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

# 5. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది

1. కన్వీనర్, యూనివర్సిటీ రిసెర్చ్ కమిటీ (URC) : ఆచార్య సి.మురళీకృష్ణ

2. పీఠాధిపతి, విద్యాత్మక వ్యవహారాలు, పరీక్షల నియంత్రణాధికారి, డైరెక్టర్ I/C, KVLR విజ్ఞాన సర్వస్వకేంద్రం : ఆచార్య వై.రెడ్డి శ్యామల

3. University Librarian, Co-ordinator, Shodh Ganga Project : డా.పి.మల్లికార్జున రావు

4. కో–ఆర్డినేటర్ ఐ/సి, యు.జి.సి.సెల్, డైరెక్టర్ ఐ/సి, IQAC, కో–ఆర్డినేటర్, స్టూడెంట్స్ గ్రీవెన్స్ సెల్, సహాయ పరీక్షల నియంత్రణాధికారి, డైరెక్టర్, యూనివర్సిటీ సెంట్రల్ అడ్మిషన్ కమిటీ (U.C.A.C) : డా.కె.హనుమంతరావు

5. ఛైర్మన్, మహిళా గ్రీవెన్స్ సెల్ : డా. బిహెచ్. పద్మప్రియ

6. NSS, Co-Ordinator, కో–ఆర్డినేటర్, రెమెడియల్ కోచింగ్ : శ్రీ. కె.శ్రీనివాసాచారి

7. Co-Ordinator, Persons with Disabilities : శ్రీ ఎం.వెంకటేశం

8. చీఫ్ వార్డెన్, యూనివర్సిటీ హాస్టల్స్ : డా. ఓని విజయ్

9. Director, BC Cell, NSS, Programme Officer : డా.కె.రత్నశ్రీ

10. Aditional Director, IQAC, నోడల్ ఆఫీసర్, స్వచ్ఛ భారత్ ఇంటర్న్ షిప్ స్కీమ్ (SBIS), Nodal Officer, Statistical Cell, Co-Ordinator, RUSA : డా.వనజా ఉదయ్

11. డైరెక్టర్ ఐ/సి, ఎస్.సి, ఎస్.టి. సెల్, NSS Programme Officer : డా.విజయపాల్ పాత్ లోత్

12. Asst. Co-ordinator, RUSA, Asst. Nodal Officer, Statistical Cell: డా.కె.సువర్చలదేవి

13. Addl. Director, IQAC : డా. ఆంతోనిరాజ్

14. Addl. Director, SC, ST Cell : శ్రీ జి.వెంకటేశ్వర్లు

15. PRO I/c. In-charge, Chitravani, Co-Ordinator I/c., Computer Cell and Language Lab : శ్రీ బి. శ్రీనివాస్ గౌడ్

16. కన్వీనర్, డా.బోయి భీమన్న సాహిత్య పీఠం : డా.బి.నమశ్శివాయ

# 6. పీఠాలు, శాఖల వారీగా ప్రోగ్రామ్స్ వివరాలు

## హైదరాబాదు ప్రాంగణం

### భాషాభివృద్ధి పీఠం

**భాషా శాస్త్ర శాఖ**

1. ఎం.ఎ. అనువర్తిత భాషాశాస్త్రం
2. ఎం.ఫిల్ భాషాశాస్త్రం
3. పిహెచ్.డి. భాషా శాస్త్రం

### లలితకళా పీఠం

**సంగీత శాఖ**

1. ఎం.ఎ. – కర్ణాటక సంగీతం (గాత్రం/మృదంగం, వీణ, వయోలిన్)
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి
4. కళాప్రవేశిక – కర్ణాటక సంగీతం (గాత్రం/మృదంగం/వీణ/వయోలిన్/వేణువు/నాదస్వరం/డోలు)
5. డిప్లొమా – లలిత సంగీతం
6. సర్టిఫికెట్ – అన్నమచార్య, రామదాసు, తెలంగాణ వాగ్గేయకారుల కీర్తనలు (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)

**రంగస్థల కళల శాఖ**

1. ఎం.పి.ఎ. – రంగస్థల కళలు
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి.
4. డిప్లొమా – మిమిక్రీ
5. డిప్లొమా – పద్యనాటకం
6. పి.జి. డిప్లొమా – రంగస్థల కళలు
7. పి.జి. డిప్లొమా – ఫిల్మ్ డైరెక్షన్ (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)

**శిల్పం – చిత్ర లేఖనం శాఖ**

1. బి.ఎఫ్.ఎ. – శిల్పం/చిత్రలేఖనం/ప్రింట్ మేకింగ్
2. ఎం.ఎఫ్.ఎ.

**నృత్య శాఖ**

1. ఎం.పి.ఎ – కూచిపూడి నృత్యం / ఆంధ్ర నాట్యం
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి. – నృత్యం

**జానపద కళల శాఖ**

1. ఎం.పి.ఎ. – జానపద కళలు
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి.
4. డిప్లొమా– ఇంద్రజాలం (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)
5. సర్టిఫికెట్ – జానపద సంగీతం
6. సర్టిఫికెట్ – జానపద నృత్యం
7. సర్టిఫికెట్– ఇంద్రజాలం (సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు)

**తెలుగు సాహిత్య శాఖ**

1. ఎం.ఎ. – తెలుగు
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి.

**సంస్కృతి, పర్యాటక శాఖ**

1. ఎం.ఎ.హిస్టరి, కల్చర్ & టూరిజం

## సామాజిక తదితర శాస్త్రాల పీఠం

**కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ**

1. ఎం.ఎ. జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి

**జ్యోతిష్య–వాస్తు శాఖ**

1. ఎం.ఎ. జ్యోతిషం
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి (అంశకాలిక)
4. పి.జి. డిప్లొమా – జ్యోతిర్వైద్యం

5. పి.జి. డిప్లొమా –జ్యోతిర్వాస్తు
6. పి.జి. డిప్లొమా –ముహోర్త విజ్ఞానం
7. డిప్లొమా – జ్యోతిషం
8. సర్టిఫికెట్ – జ్యోతిషం

### తులనాత్మక అధ్యయన కేంద్రం

ఎం.ఫిల్ మరియు పిహెచ్.డి.

### భాషలు - అనువాద అధ్యయన కేంద్రం

పిహెచ్.డి.

## నన్నయ ప్రాంగణం – రాజమండ్రి

### సాహిత్య పీఠం

**తెలుగు సాహిత్య అధ్యయన శాఖ**

1. ఎం.ఎ. – తెలుగు
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి.

## పాల్కురికి సోమనాథ ప్రాంగణం – శ్రీశైలం

### చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం

**తెలుగువారి చరిత్ర సంస్కృతి శాఖ**
**శాసన లేఖన శాఖ**
**పురావస్తు, వాస్తు కళల శాఖ**

1. ఎం.ఎ. – చరిత్ర, పురావస్తు శాస్త్రం
2. ఎం.ఫిల్
3. పిహెచ్.డి.

## పోతన ప్రాంగణం – వరంగల్లు

### జానపద గిరిజన విజ్ఞాన పీఠం

**జానపద విజ్ఞాన అధ్యయన శాఖ**
**గిరిజన అధ్యయన శాఖ**

1. ఎం.ఫిల్
2. పిహెచ్.డి.

## శ్రీ సిద్ధేంద్రయోగి ప్రాంగణం - కూచిపూడి

### శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం

1. ఎం.పి.ఎ. – కూచిపూడి నృత్యం
2. డిప్లొమా – కూచిపూడి నృత్యం
3. డిప్లొమా – యక్షగానం
4. డిప్లొమా – సాత్త్వికాభినయం
5. సర్టిఫికెట్ – కూచిపూడి నృత్యం
6. సర్టిఫికెట్ – కర్ణాటక సంగీతం (గాత్రం/మృదంగం/వయోలిన్)
7. కళాప్రవేశిక – కూచిపూడి నృత్యం
8. సర్టిఫికెట్ – క్షేత్రయ్య పదాలు (సంగీతం) (మొవ్వ, మొవ్వ మండలం)

# 7. ప్రోగ్రామ్స్ కాలవ్యవధి, సీట్లు, అర్హతల వివరాలు

| కోర్సు | కాలవ్యవధి | సీట్లు | ప్రవేశార్హతలు |
|---|---|---|---|

## హైదరాబాదు ప్రాంగణం

| | | | |
|---|---|---|---|
| **బి.ఎఫ్.ఎ.**<br>శిల్పం –చిత్రలేఖనం<br>ప్రింట్ మేకింగ్ | 4 సంవత్సరాలు<br>8 సెమిస్టర్లు | 40 | 1. 2019 మార్చిలో గానీ, ఆ తరువాత గానీ ఇంటర్మీడియట్ పాసై ఉండాలి<br>*లేదా*<br>2. దేవాదాయ శిల్పకళలో నాలుగు సంవత్సరాల డిప్లొమా కోర్సు పూర్తి చేసి ఉండాలి. |
| **ఎం.ఎఫ్.ఎ.** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | బి.ఎఫ్.ఎ. పాసై ఉండాలి. |
| **ఎం.ఎ. జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ/బి.కాం/బి.ఎస్.సి./బి.ఎఫ్.ఎ. డిగ్రీ పాసై ఉండాలి. |
| **ఎం.ఎ. అనువర్తిత భాషాశాస్త్రం** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి తెలుగు రెండవ భాషగా బి.ఎ./ బి.కాం/బి.యస్‌సి. డిగ్రీ పాసై ఉండాలి. |
| **ఎం.ఎ. కర్ణాటక సంగీతం**<br>(గాత్రం–మృదంగం – వీణ, వయోలిన్) | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కర్ణాటక సంగీతంలో డిగ్రీ పాసై ఉండాలి.<br>*లేదా*<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండి<br>అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంగీతంలో (సంబంధిత విషయంలో) డిప్లొమా ఉండాలి.<br>*లేదా*<br>ఆ. సంగీతంలో (సంబంధిత విషయంలో) ఆకాశవాణి 'బి' గ్రేడ్ ఆర్టిస్టు అయి ఉండాలి. |

| | | | |
|---|---|---|---|
| **ఎం.పి.ఎ. నృత్యం**<br>(కూచిపూడి/ఆంధ్ర నాట్యం) | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి నృత్యంలో డిగ్రీ ఉండాలి.<br>***లేదా***<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ./బి.కాం/ బి.యస్‌సి/ బి.ఎఫ్.ఎ., డిగ్రీ కానీ తత్సమానమైన ఏ ఇతర డిగ్రీ కానీ కలిగి ఉండి<br>అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ***లేదా***<br>ఆ. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య సంస్థలలో 5 సం.ల ప్రదర్శనానుభవం కలిగి ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి. ***లేదా***<br>ఇ. సంబంధిత విషయంలో దూరదర్శన్ 'బి' గ్రేడ్ ఆర్టిస్ట్ అయి ఉండాలి. |
| **ఎం.పి.ఎ**<br>**జానపద కళలు** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి తెలుగు రెండవ భాషగా బి.ఎ./ బి.కాం/ బి.యస్‌సి/బి.ఎఫ్.ఎ./బి. ఎ. (లాంగ్వేజస్) డిగ్రీ పాసై ఉండి<br>అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల నుంచి జానపద కళలు, రంగస్థల కళలు, సంగీతం, నృత్యాలలో డిప్లొమా/ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. ***లేదా***<br>ఆ. రేడియో /దూరదర్శన్‌లలో జానపద సంగీతం/ నృత్యం సర్టిఫికెట్ ఉండాలి. |
| **ఎం.పి.ఎ.**<br>**రంగస్థల కళలు** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి రంగస్థల కళల్లో బి.ఎ. డిగ్రీ పాసై ఉండాలి.<br>***లేదా***<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ./బి.కాం/బి.యస్‌సి/బి.ఎఫ్.ఎ. డిగ్రీ పాసై ఉండి<br>అ. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య, నాటక కళా సంస్థలలో 5 సం.ల అనుభవం ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి. ***లేదా*** |

| | | | |
|---|---|---|---|
| | | | ఆ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి రంగస్థలకళల్లో ఒక సంవత్సర కాలపరిమితికి తక్కువకాని డిప్లొమా కలిగి ఉండాలి. ***లేదా***<br>ఇ. సంబంధిత విషయంలో ఆకాశవాణి 'బి' గ్రేడ్ ఆర్టిస్టు అయి ఉండాలి. ***లేదా***<br>ఈ.దూరదర్శన్‌లో రంగస్థల కళల కార్యక్రమాలలో పాల్గొంటూ 5 సం. అనుభవం కలిగి ఉన్నట్లు సర్టిఫికేట్ ఉండాలి. |
| **ఎం.ఎ. తెలుగు** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మొదటి, రెండవ సంవత్సరాలలో తెలుగు రెండవ భాషగా బి. ఏ./బి.కాం./బి.యస్‌సి. డిగ్రీ లేదా తెలుగు ఆప్షనల్‌గా డిగ్రీ పాసై ఉండాలి. |
| **ఎం.ఎ.హిస్టరి, కల్చర్ & టూరిజం** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి. ఏ./బి.కాం./బి.యస్‌సి. డిగ్రీ పాసై ఉండాలి. |

**సాయంకాలం కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **ఎం.ఎ. జ్యోతిషం** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40<br>ఏదైనా | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పాసై ఉండాలి. |

**పి.జి. డిప్లొమా కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **రంగస్థల కళలు**<br>ఏదైనా | 1 సంవత్సరం | 20 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పాసై ఉండాలి.<br>2. రంగస్థల కళల్లో అభినివేశం లేదా టెలివిజన్ ఎపిసోడ్స్‌లో నటించినట్లు ఆయా దర్శకుల నుంచి సర్టిఫికెట్ పొంది ఉండాలి. |
| **ఫిల్మ్ డైరెక్షన్**<br>(సెల్ఫ్ ఫైనాన్స్) ఏదైనా | 1 సంవత్సరం | 40 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పాసై ఉండాలి. |
| **జ్యోతిర్వాస్తు, ఆధునిక నిర్మాణ శిల్పం (ఆర్కిటెక్చర్), ఇంటీరియర్ డెకరేషన్** | 1 సంవత్సరం<br>ఏదైనా | 4 0 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పాసై ఉండాలి. (జ్యోతిషంలో సర్టిఫికెట్ ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది.) |

| | | | |
|---|---|---|---|
| **జ్యోతిర్వైద్యం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **ముహూర్త విజ్ఞానం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **జానపద సంగీతం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **జానపద నృత్యం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| **జానపద వాద్యం** | 1 సంవత్సరం | 20 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |

**డిప్లొమా కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **జ్యోతిషం** | 1 సంవత్సరం | 40 | విశ్వవిద్యాలయం నిర్వహించే జ్యోతిషం సర్టిఫికెట్ కోర్సులో ఉత్తీర్ణత ***లేదా*** పదవ తరగతి ఉత్తీర్ణతతోపాటు విశ్వవిద్యాలయం నిర్వహించే సర్టిఫికెట్ కోర్సు స్థాయి సిలబస్‌గల అర్హత పరీక్షలో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. |
| **లలితసంగీతం** | 2 సంవత్సరాలు | 20 | పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై16-60 సం.ల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. |
| **పద్యనాటకం** | 2 సంవత్సరాలు 20 | | పదవ తరగతి ఉత్తీర్ణులై 16-60 సం.ల. మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. |
| **హరికథ** | 2 సంవత్సరాలు 2 | 0 | 1. తెలుగు రాయడం, చదవడం తెలిసి, 18 సం.లు. నిండి ఉండాలి.<br>2. కనీసం రెండు హరికథలు చెప్పిన అనుభవం ఉండాలి. |
| **కూచిపూడి / ఆంధ్రనాట్యం** | 2 సంవత్సరాలు | 20 | కూచిపూడి / ఆంధ్రనాట్యం కోర్సులలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| **సాత్త్వికాభినయం** | 1 సంవత్సరం | 20 | పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కూచిపూడి, ఆంధ్రనాట్యాల్లో సర్టిఫికెట్ కోర్సు పాసై ఉండాలి. (మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంకాలం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది.) |

| | | | |
|---|---|---|---|
| **బుర్రకథ** | 1 సంవత్సరం | 20 | పదవ తరగతి ఉత్తీర్ణులై 18 – 60 సం.ల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. |
| **యక్షగానం** | 1 సంవత్సరం | 20 | నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| **మిమిక్రీ** | 1 సంవత్సరం | 20 | పదవ తరగతి ఉత్తీర్ణులై తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం కలిగి ఉండాలి. |
| **ఇంద్రజాలం** (సెల్ఫ్ ఫైనాన్స్) | 1 సంవత్సరం | 3 0 | పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, సర్టిఫికెట్ కోర్సు ఇన్ మ్యాజిక్ పాసై ఉండాలి. లేదా మూడు సంవత్సరాలు అనుభవం ఉన్నట్లుగా ప్రముఖ రంగస్థల సంస్థల నుండి లేదా వ్యక్తుల నుండి ధ్రువీకరణ పత్రం ఉండాలి. మూడు సంవత్సరాల పేపర్ కటింగ్/సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులు అర్హులు. |

**సర్టిఫికెట్ కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **జ్యోతిషం** | 1 సంవత్సరం | 60 | ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. |
| **జానపద సంగీతం** | 6 నెలలు | 20 | తెలుగు చదవడం, రాయడం వచ్చి ఉండాలి. |
| **జానపద నృత్యం** | 6 నెలలు | 20 | తెలుగు చదవడం, రాయడం వచ్చి ఉండాలి. |
| **జానపద వాద్యం** | 6 నెలలు | 20 | తెలుగు చదవడం, రాయడం వచ్చి ఉండాలి. |
| **ఇంద్రజాలం** (సెల్ఫ్ ఫైనాన్స్) | 6 నెలలు | 20 | ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్ష పాసై ఉండాలి |

**కళాప్రవేశిక కోర్సులు**

| | | | |
|---|---|---|---|
| **కర్ణాటక సంగీతం** (గాత్రం/మృదంగం/ వయొలిన్/వేణువు/ వీణ/నాదస్వరం/డోలు) | 1 సంవత్సరం | 40 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు కర్ణాటక సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి. |
| **భక్తి సంగీతం** | 1 సంవత్సరం | 20 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి. |
| **కూచిపూడి నృత్యం** | 2 సంవత్సరాలు | 20 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు కూచిపూడి నృత్యంలో అభిరుచి కలిగి ఉండాలి. |

**సర్టిఫికెట్ కోర్సు** (సెల్ఫ్ ఫైనాన్స్) 6 నెలలు 20 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి
అన్నమాచార్య కీర్తనల పరిచయం

**సర్టిఫికెట్ కోర్సు** (సెల్ఫ్ ఫైనాన్స్) 6నెలలు 20 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి
రామదాసు కీర్తనలు పరిచయం

**సర్టిఫికెట్ కోర్సు** (సెల్ఫ్ ఫైనాన్స్) 6నెలలు 20 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి
తెలంగాణ వాగ్గేయకారుల కీర్తనల పరిచయం
ఏపూరి హనుమద్దాసు, పాటల రామన్న, శేషదాసు

**ప్రాథమిక, ప్రవీణ కోర్సులు**

**ప్రాథమిక – మనోధర్మ సంగీతం** (సెల్ఫ్ ఫైనాన్స్) 3 నెలలు 20 తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి.

**ప్రవీణ – మనోధర్మ సంగీతం** (సెల్ఫ్ ఫైనాన్స్) 3 నెలలు 20 తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానంతో పాటు సంగీతంలో అభిరుచి కలిగి ఉండాలి.

## నన్నయ ప్రాంగణం : రాజమండ్రి

| | | | |
|---|---|---|---|
| **ఎం.ఎ. తెలుగు** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మొదటి, రెండవ సంవత్సరాలలో తెలుగు రెండవ భాషగా బి. ఏ./బి.కాం./బి.యస్‌సి. డిగ్రీ లేదా తెలుగు ఆప్షనల్‌గా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. |

## పాల్కురికి సోమనాథ ప్రాంగణం : శ్రీశైలం

| | | | |
|---|---|---|---|
| **ఎం.ఎ. చరిత్ర, పురావస్తు శాస్త్రం** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బి.ఎ., బి.ఎఫ్.ఎ., బి.కాం., & బి.ఎస్సి. ప్రొగ్రాంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. |

## శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం : కూచిపూడి

| | | | |
|---|---|---|---|
| **ఎం.పి.ఎ. కూచిపూడి నృత్యం** | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 40 | 1. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి నృత్యంలో డిగ్రీ ఉండాలి.<br>*లేదా*<br>2. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ./బి.కాం/ బి.యస్‌సి/బి.ఎఫ్.ఎ., డిగ్రీ కానీ తత్సమానమైన ఏ ఇతర డిగ్రీకానీకలిగి ఉండి |

| | | | |
|---|---|---|---|
| | | | ఆ. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ***లేదా***<br>ఇ. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య, నాటక కళాసంస్థలలో 5 సం.ల ప్రదర్శనానుభవం ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి.<br>***లేదా***<br>ఈ.సంబంధిత విషయంలో దూరదర్శన్ 'బి' గ్రేడ్ ఆర్టిస్ట్ అయి ఉండాలి. |
| **డిప్లొమా– కూచిపూడి నృత్యం** | 2 సంవత్సరాలు 3 పూర్తికాలిక కోర్సు | 0 | కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| **డిప్లొమా– యక్షగానం** | 1 సంవత్సరం 3 పూర్తికాలిక కోర్సు | 0 | నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| **డిప్లొమా– సాత్త్వికాభినయం** | 1 సంవత్సరం 3 | 0 | పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.<br>కూచిపూడి, ఆంధ్రనాట్యాల్లో సర్టిఫికెట్ కోర్సు పాసై ఉండాలి.<br>(కోర్సును మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంకాలం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది.) |
| **సర్టిఫికెట్ – కూచిపూడి నృత్యం** | 4 సంవత్సరాలు పూర్తికాలిక కోర్సు | 50 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం కలిగి, పది సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. |
| **సర్టిఫికెట్ – కర్ణాటక సంగీతం** (గాత్రం/మృదంగం/ వయోలిన్) | 4 సంవత్సరాలు పూర్తికాలిక కోర్సు | 50 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం కలిగి, పది సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. |
| **సర్టిఫికెట్ క్షేత్రయ్య పదాలు** (సంగీతం)<br>మొవ్వ, మొవ్వ మండలం | 1 సంవత్సరం పూర్తి కాలిక కోర్సు | 20 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం కలిగి, పది సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. |
| **కళాప్రవేశిక కూచిపూడి నృత్యం** | 2 సంవత్సరాలు 5 సాయంకాలం కోర్సు | 0 | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం, సంబంధిత విషయంలో అభిరుచి కలిగిఉండాలి. |

# 8. ప్రవేశ పద్ధతి

1. పూర్తికాలిక (రెగ్యులర్) ప్రోగ్రాంలలో ప్రవేశం నిమిత్తం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రవేశ పరీక్షలో 100 మార్కులకు బహుళ ఐచ్చిక ప్రశ్నలు (Multiple choice) పరీక్ష ఉంటుంది. కానీ ప్రదర్శనా కళల ప్రోగ్రాంలలో (అంటే లలితకళాపీఠంలోని ప్రోగ్రాంలలో) ప్రవేశ పరీక్ష సిద్ధాంతానికి 50 మార్కులు, ప్రాయోగికానికి 50 మార్కులతో ఉంటుంది.

2. నిర్ణీత సీట్ల సంఖ్య కంటే తక్కువ దరఖాస్తు లు వచ్చిన ప్రోగ్రాంలకు ప్రవేశ పరీక్ష లేకుండానే మార్కుల ప్రతిపాదిక ఆధారంగా ప్రవేశం కల్పించడం జరుగుతుంది.

3. సాయంకాలం ప్రోగ్రాంలన్నింటికీ మౌఖిక పరీక్ష ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుంది.

4. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయి. అన్ని ప్రోగ్రాంలలో ప్రవేశానికి కనీసం 36 శాతం (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 15 శాతం ) మార్కులు పొందిన అభ్యర్థులు అర్హులు. ప్రదర్శన కళల ప్రోగ్రాం లలో సిద్ధాంతం , ప్రాయోగికం పరీక్షల్లో విడివిడిగా కనీస నిర్ణీత అర్హత మార్కులు 18+18 (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 7.5+7.5 ) పొందిన వారే ప్రవేశానికి అర్హులవుతారు.

5. ఏ ప్రోగ్రాంలలోనైనా ఐదుగురు కంటే తక్కువమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నట్లయితే ఆ ప్రోగ్రాం నిర్వహించడం వీలుపడదు. ప్రాథమిక–మనోధర్మ సంగీతం, ప్రవీణ– మనోధర్మ సంగీతం ప్రోగ్రాంలలో పదిమంది కంటే తక్కువమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నట్లయితే ఆ ప్రోగ్రాంలలో నిర్వహించడం వీలుపడదు.

6. ఏ విశ్వవిద్యాలయం నుంచైనా ఒక ప్రోగ్రాం పూర్తి చేసిన వారు తిరిగి అదే ప్రోగ్రాంలో ప్రవేశానికి అర్హులుకారు.

# 9. దరఖాస్తు చేసుకునే పద్ధతి

2021–22 విద్యా సంవత్సరానికి విశ్వవిద్యాలయం నిర్వహించే బి.ఎఫ్.ఎ–శిల్పం /చిత్రలేఖనం/ప్రింట్ మేకింగ్, ఎం.ఏ. అనువర్తిత భాషాశాస్త్రం, ఎం.ఏ. కమ్యూనికేషన్ & జర్నలిజం, ఎం.ఏ. జ్యోతిషం, ఎం.ఏ కర్ణాటక సంగీతం, (గాత్రం /మృదంగం/వీణ/వయోలిన్), ఎం.పి.ఏ.కూచిపూడి నృత్యం /ఆంధ్రనాట్యం, ఎం.పి.ఏ. రంగస్థల కళలు, ఎం.పి.ఎ.జానపద కళలు, ఎం.ఏ.తెలుగు (హైదరాబాదు, రాజమండ్రి ప్రాంగణం), ఎం.ఏ.చరిత్ర, పురావస్తు శాస్త్రం (శ్రీశైలం ప్రాంగణం), ఎం.పి.ఏ. కూచిపూడి నృత్యం (కూచిపూడి ప్రాంగణం), వివిధ పి.జి.డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశం కోసం ఆన్ లైన్ ద్వారా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరడమైంది. పూర్తి వివరాలను ఈ వెబ్ సైట్లలో ఉంచడమైంది. www.teluguuniversity & www.pstucet.org ఈ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి.

## ప్రవేశ పరీక్షా కేంద్రాలు

హైదరాబాద్, వరంగల్, రాజమండ్రి, శ్రీశైలం, కూచిపూడిల్లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయా ప్రాంగణాల్లోని ప్రోగ్రాంలకు ప్రవేశ పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది.

# 10. 2021-22 విద్యా సం. ఫీజుల వివరాలు

## బి.ఎఫ్.ఎ. (నాలుగు సంవత్సరాల కోర్సు)

| | మొదటి సం. (2021-22 బ్యాచ్) రూ.లు | రెండవ సం. (2020-21 బ్యాచ్) రూ.లు | మూడవ సం. (2019-20 బ్యాచ్) రూ.లు | నాల్గవ సం. (2018-19 బ్యాచ్) రూ.లు |
|---|---|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- | -- | -- |
| ట్యూషను ఫీజు | 8,360.00 | 7,600.00 | 6,900.00 | 6,270.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- | -- | -- |
| మైగ్రేషన్ ఫీజు (ఇతర రాష్ట్రాల నుంచి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి మాత్రమే) | 200.00 | -- | -- | -- |
| **మొత్తం రూపాయలు:** | **9,060.00** | **7,600.00** | **6,900.00** | **6,270.00** |

## ఎం.ఎఫ్.ఎ. (రెండు సంవత్సరాల కోర్సు)

| | మొదటి సంవత్సరం (2021-22 బ్యాచ్) రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 45,000.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **45,700.00** |

## ఎం.ఎ. కమ్యూనికేషన్ & జర్నలిజం (రెండు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సు)

| | మొదటి సంవత్సరం (2021-22 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2020-21 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 5,940.00 | 5,400.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **6,640.00** | **5,400.00** |

## ఎం.ఎ. / ఎం.పి.ఎ. (రెండు సంవత్సరాల కోర్సు)

| | మొదటి సంవత్సరం (2021-22 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2020-21 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 4,730.00 | 4,300.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **5,430.00** | **4,300.00** |

## ఎం.ఎ. హిస్టరి, కల్చర్ & టూరిజం (రెండు సంవత్సరాల కోర్సు)

| | మొదటి సంవత్సరం (2021-22 బ్యాచ్) రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 15,000.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **15,700.00** |

## ఎం.ఫిల్

| | రూ. |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 8,830.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 500.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **9,730.00** |

**గమనిక :**1. ఎం.ఫిల్ ప్రోగ్రాంకు కాలపరిమితి ఒక సంవత్సరం. ప్రవేశం పొందిన కాలం నుండి ఒక సంవత్సరం పూర్తి అయిన వెంటనే పొడిగింపు కాలానికి అభ్యర్థిస్తూ, ఆ విద్యా సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించవలసివుటుంది.

2. పొడిగింపు కాలంలో పరిశోధక వ్యాసం సమర్పించని విద్యార్థులు వెనువెంటనే రీ-రిజిస్ట్రేషన్‌కు అభ్యర్థించాలి. రీ-రిజిస్ట్రేషన్ ఫీజు రూ.2,500/-లు తో పాటు ఆయా విద్యా సంవత్సరాల ట్యూషన్ ఫీజు చెల్లించవలసివుంటుంది.

## పిహెచ్.డి.

| | పూర్తికాలిక<br>రూ.లు | అంశకాలిక<br>రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | 200.00 |
| ట్యూషను ఫీజు | 9,700.00 | 11,900.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 1,000.00 | 1,000.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **11,100.00** | **13,300.00** |

**గమనిక :**

1. రెండు, మూడు మరియు నాల్గవ సంవత్సరానికి పూర్తికాలిక అభ్యర్థులు రూ. 9,700/-ల చొప్పున , అంశకాలిక అభ్యర్థులు రూ. 11,900/-ల చొప్పున ప్రతి సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించాలి. అయిదవ సంవత్సరం నుండి పొడిగింపు కాలానికి ఆయా విద్యా సంవత్సరాలకు సంబంధించిన ట్యూషన్ ఫీజులు చెల్లించాలి.
2. i) విదేశీ విద్యార్థులకు మొదటి సంవత్సరానికి ఫీజు 1200 అమెరికన్ డాలర్లు

   ii) రెండవ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరానికి ఫీజు 1200 అమెరికన్ డాలర్లు.

3. పరిశోధనాంశం సవరణ లేదా సిద్ధాంత వ్యాసం శీర్షిక సవరణ ఫీజు రూ. 500/-

### పి.జి. డిప్లొమా కోర్సులు (ఒక సంవత్సరం)

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 4,800.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| మొత్తం రూపాయలు: | **5,200.00** |

**1.** సర్టిఫికెట్
**2.** డిప్లొమా
**3.** కళాప్రవేశిక

} ఒక సంవత్సరం

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 3,600.00 |
| మొత్తం రూపాయలు: | **3,800.00** |

1. డిప్లొమా
2. కళాప్రవేశిక

} రెండు సంవత్సరాలు

| | మొదటి సంవత్సరం (2021–22 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2020–21 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 3,600.00 | 3,270.00 |
| మొత్తం రూపాయలు: | **3,800.00** | **3,270.00** |

**1.** జానపద సంగీతం/ జానపద నృత్యం ( **6** నెలల సర్టిఫికెట్ కోర్సులు) ఫీజు: రూ.1200/-లు

2. శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం– కూచిపూడి. సర్టిఫికెట్ (నాలుగు సంవత్సరాలు),కూచిపూడి డిప్లొమా (రెండు సంవత్సరాలు)ఫీజు : రూ.550/-లు (సంవత్సరానికి)

# సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు

## అ) పి.జి. డిప్లొమా ఇన్ ఫిల్మ్ డైరెక్షన్ (ఒక సంవత్సరం)

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 36,660.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **37,060.00** |

## ఆ) ఇంద్రజాలం – డిప్లొమా కోర్సు (ఒక సంవత్సరం)

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 7,000.00 |
| **మొత్తం రూపాయలు:** | **7,200.00** |

## ఇ) ఇంద్రజాలం – సర్టిఫికెట్ కోర్సు (6 నెలలు)

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 4,800.00 |
| **మొత్తం రూపాయలు:** | **5,000.00** |

## ఈ) అన్నమచార్య, రామదాసు, తెలంగాణ వాగ్గేయకారుల కీర్తనలు- సర్టిఫికెట్ కోర్సు (6 నెలలు)

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 6,500.00 |
| **మొత్తం రూపాయలు:** | **6,700.00** |

## ఉ) ప్రాథమిక– మనోధర్మ & ప్రవీణ –మనోధర్మ

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 4,000.00 |
| **మొత్తం రూపాయలు:** | **4,200.00** |

### ఆలస్య రుసుం

రెండు, మూడు, నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నిర్దేశించిన తేదీలోగా ట్యూషన్ ఫీజు మొత్తం ఒకే విడతలో చెల్లించాలి. చెల్లించలేనట్లయితే చెల్లించవలసిన చివరి తేదీ తర్వాత 15 రోజుల లోపల రూ.200/-ల ఆలస్య రుసుముతో ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల ప్రవేశం రద్దవుతుంది.

**గమనిక :**

1. విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రలకు సంబంధించి విశ్వవిద్యాలయం ఏ విధమైన ఖర్చు భరించదు. ఆయా ప్రొగ్రాంల పాఠ్యాంశాలలో భాగంగా విద్యార్థులు విజ్ఞాన యాత్రలకు వెళ్ళవలసి వచ్చినట్లయితే ఆ ఖర్చులను విద్యార్థులే స్వయంగా భరించుకోవలసి ఉంటుంది.
2. విద్యార్థి తన గుర్తింపు కార్డును పోగొట్టుకొన్నట్లయితే తగిన కారణాలను వివరిస్తూ డూప్లికేట్ గుర్తింపు కార్డు కోరుతూ అభ్యర్థన లేఖతో పాటు రూ. 50/-లకు 'రిజిస్ట్రార్' పేరు మీద తీసిన డి.డి.ని జతపరచి సంబంధిత శాఖాధిపతి సిఫారసుతో పీఠాధిపతికి సమర్పించి డూప్లికేటు కార్డు పొందవలసి ఉంటుంది.

# 11. హాజరు శాతం

విశ్వవిద్యాలయంలో పూర్తికాలిక (రెగ్యులర్) ప్రొగ్రాంలలో ప్రవేశించిన అభ్యర్థులు సెమిస్టరు పరీక్షలు రాయడానికి 75శాతం హాజరు విధిగా ఉండాలి. 75 శాతం కన్నా తక్కువ హాజరు ఉన్న అభ్యర్థులు సెమిస్టర్ / సంవత్సరాంత పరీక్షలకు హాజరు కావడానికి అర్హులు కారు. అనారోగ్యరీత్యా మెడికల్ సర్టిఫికెట్‌పై 10 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. ఇందుకోసం రూ. 500/-లకు (కండొనేషన్ ఫీజు) డి.డి. రూపేణా రిజిస్ట్రార్ పేర తీసి విశ్వవిద్యాలయానికి సమర్పించాలి.

# 12. ఉత్తీర్ణత గ్రేడ్స్ వివరాలు (CBCS)

**1. U.G., P.G. Courses:**

**A) Percentage & Relative Letter Grade**

| Grade | Percentage of Marks |
|---|---|
| **A+** | 75% & above |
| **A** | 65% to 74% |
| **B+** | 60% to 64% |
| **B** | 55% to 59% |
| **C** | 50% to 54% |
| **D** | 40% to 49% |
| **F** | Less than and equal to 39% |

**B) Scale Points & Grades**

| Scale Points | Grades |
|---|---|
| 10 points | A+ |
| 9 points | A |
| 8 points | B+ |
| 7 points | B |
| 6 points | C |
| 5 points | D |
| 0 points | F |

**C) Distribution of Divisions**

| Class | Grade Points (CGPA) |
|---|---|
| I Division with Distinction | 8 to 10 |
| I Division | 6.5 to < 8 |
| II Division | 5.5 to < 6.5 |
| II Division 55% of marks | 6 |
| III Division | 5 to < 5.5 |
| Fail | Below 5 |

**2. డిప్లొమా, సర్టిఫికెట్, కళా ప్రవేశిక కోర్సులు:**

35 శాతం నుంచి 50 శాతం లోపల – సామాన్యశ్రేణి

50 శాతం నుంచి 60 శాతం లోపల - ద్వితీయ శ్రేణి

60 శాతం నుంచి 70 శాతం లోపల - ప్రథమ శ్రేణి

70 శాతం అంతకు పైన - విశిష్ట శ్రేణి

# 13. నిలుపుదల (డిటెన్షన్)

బి.ఎఫ్.ఎ. మరియు పి.జి. ప్రోగ్రాంలలో మొదటి సెమిస్టర్‌లో నిబంధనల మేరకు అన్ని ఫీజులు చెల్లించి, తగిన హాజరు శాతం కలిగి , హాల్ టికెట్లు పొందిన విద్యార్థులెవరైనా అనివార్య కారణాల వల్ల పరీక్షకు హాజరు కానట్లయితే వారు రెండవ సెమిస్టర్ ప్రవేశానికి అర్హులు. అయితే ఆ సంవత్సరం రెండు సెమిస్టర్లలోని మొత్తం పేపర్లలో కనీసం సగం పేపర్లు ఉత్తీర్ణులైనవారు మాత్రమే రెండవ సంవత్సరంలోకి ప్రమోట్ కావడానికి అర్హులు. ఇదే పద్ధతి మూడు, నాలుగు సంవత్సరాలకు కూడా వర్తిస్తుంది. ఏ సంవత్సరంలోనైనా ఆ సంవత్సరంలోని మొత్తం పేపర్లలో సగం పేపర్లు ఉత్తీర్ణులు కాని విద్యార్థులు తదుపరి సంవత్సరానికి ప్రవేశార్హత కోల్పోతారు.

# 14. మెరుగుదల (ఇంప్రూవ్‌మెంట్)

విశ్వవిద్యాలయంలోని వివిధ ప్రొగ్రామ్స్ ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఆయా కోర్సుల రెట్టింపు కాలపరిమితిలోగా రాసుకోవడానికి అనుమతించడం జరుగుతుంది. అయితే ఏ సంవత్సరంలోనైనా లేదా సెమిస్టర్‌లోనైనా అన్ని పేపర్లు పాసైన వారు మాత్రమే ఆ తదుపరి వెంటనే జరిగే పరీక్షలలో ఇంప్రూవ్‌మెంట్ రాసుకోవచ్చు. ఆ పిమ్మట ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం వీలుపడదు.

# 15. వేధించడం (ర్యాగింగ్)

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్‌ను నిషేధించడమైంది. ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే అట్టి వారు శిక్షార్హులవుతారు. విద్యార్థులు ప్రొగ్రాంలలో చేరినప్పుడు ర్యాగింగ్‌లో పాల్గొనబోమని హామీపత్రాన్ని ఇవ్వవలసి ఉంటుంది.

ర్యాగింగ్‌కు సంబంధించిన పలు విషయాలపై అవగాహనకోసం, అఫిడవిట్‌లు సమర్పించడంకోసం విద్యార్థులు జాతీయస్థాయిలోగల మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖవారి వెబ్‌సైటు www.antiragging.in లేదా www.amanmovement.org ను సంప్రదించవచ్చు. అలాగే ర్యాగింగ్‌కు సంబంధించి విద్యార్థులకు ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే విశ్వవిద్యాలయ స్థాయిలోగల కింది కమిటీలోని సభ్యులకు తెలియపరచవచ్చు.

1. ఆచార్య వై.రెడ్డి శ్యామల – అధ్యక్షులు – 23230641 Ext. 356
2. డా.కోట్ల హనుమంతరావు – సభ్యులు – 23230641 Ext. 341
3. డా.బిహెచ్.పద్మప్రియ – సభ్యులు – 23230641 Ext. 346
4. డా.ఓని విజయ్ – సభ్యులు – 23230641 Ext. 340

# 16. పునఃప్రవేశం (రీ-అడ్మిషన్)

ప్రవేశం పొంది ప్రొగ్రాంలో మధ్యలో ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ తీసుకునిగాని / తీసుకోకుండా గాని విశ్వవిద్యాలయం వదలి వెళ్ళిన వారు నిబంధనల మేరకు రెండవ / మూడవ / నాల్గవ సంవత్సరంలోకి అర్హత పొంది, కారణాంతరాల వల్ల కంటిన్యూ చేయనట్లయితే కోర్సు కాలపరిమితికి రెట్టింపు కాలపరిమితిలోగా కోర్సు పూర్తి చేసే విధంగా తిరిగి ప్రవేశం కల్పించవచ్చు. (టి.సి. తీసుకొని వెళ్ళినవారు అడ్మిషన్ ఫీజు , ట్యూషన్ ఫీజు , టి.సి. తీసుకోని వారు కేవలం ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది.) బి.ఎఫ్.ఎ. మరియు పి.జి. ప్రొగ్రాంలు చేసే విద్యార్థులు ప్రథమ సంవత్సరం మధ్యలోనే డిస్‌కంటిన్యూ చేసినట్లయితే ఆ తదుపరి సంవత్సరంలో మాత్రమే , మరల ప్రవేశపరీక్ష లేకుండా ప్రవేశం పొందడానికి అర్హత ఉంటుంది. సంబంధిత ఫీజులు మొత్తం మరల చెల్లించవలసి ఉంటుంది. వారికి ఉపకార వేతనం పొందే అర్హత ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటుంది.

# 17. రిజర్వేషన్లు

మహిళలకు మొత్తం సీట్లలో 33 1/3 శాతం సీట్లు కేటాయించడమవుతుంది. ప్రతి క్యాటగిరీలోని మొత్తం సీట్లలో మహిళలకు ఈ కేటాయింపు వర్తిస్తుంది. ఎస్.సి. , ఎస్.టి., బి.సి., వికలాంగులకు ఈ కింద తెలిపిన ప్రకారం సీట్లు కేటాయించడ మవుతుంది.

ఎస్.సి. – 15 శాతం

ఎస్.టి. – 6 శాతం

బి.సి. – 25 శాతం (గ్రూప్ – ఎ - 7 శాతం, గ్రూప్ – బి - 10 శాతం, గ్రూప్ – సి - 1 శాతం, గ్రూప్ – డి - 7 శాతం)

బి.సి. గ్రూప్ – ఇ (ముస్లింలు) - 4 శాతం (కోర్టు ఉత్తర్వులకు లోబడి)

వికలాంగులకు - 5 శాతం

E.W.S. – 10%

# 18. అదనపు సీట్లు

విశ్వవిద్యాలయం నిర్వహించే బి.ఎఫ్.ఎ. , ఎం.ఎ., ఎం.పి.ఎ., ఎం.సి.జె., పి.జి. డిప్లొమా ప్రొగ్రాంలలో నిర్దేశించిన సీట్లకు అదనంగా 2 సీట్లు ఈ కింద సూచించిన అభ్యర్థులకు యు.జి.సి., ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యతా క్రమంలో కేటాయించడమవుతుంది.

1. మాజీ సైనికుల పిల్లలకు, సైనికుల పిల్లలకు
2. స్పోర్ట్స్ / ఎన్.సి.సి./ ఎన్. ఎస్. ఎస్. సర్టిఫికెట్లు పొందిన వారికి.

పైన సూచించిన కోటాలో సీట్లు పొందగోరేవారు తాము ఏ కేటగిరిలో సీట్లు పొందగోరుతున్నారో దానికి సంబంధించిన పూర్తి వివరాలు దరఖాస్తులో సూచించి , అందుకు సంబంధించిన సర్టిఫికెట్ల నకలు ప్రతులు దరఖాస్తుకు జతపరచాలి.

**గమనిక :** APSCHE వారి లేఖ నం. APSCHE/UM-738/Committ.NI.Quota/Rajbhavan/2006, dt. 9.3.2006 ప్రకారం జాతీయ సమైక్యతా కోటా (National Integration Quota) కింద ఇతర రాష్ట్రాల విద్యార్థులకు విశ్వవిద్యాలయంలోని అన్ని రెగ్యులర్ ప్రొగ్రాం లలో 5 శాతం సీట్లు అదనంగా (Supernumerary Seats) కేటాయించడమవుతుంది. వీరు రెగ్యులర్ ప్రొగ్రాం లకు విద్యార్థులు చెల్లిస్తున్న రేట్ల ప్రకారం ఫీజులు చెల్లించాలి.

# 19. ప్రవాసాంధ్రులకు సీట్ల కేటాయింపు

యు.జి. ప్రోగ్రాంలలో రాష్ట్రేతరాంధ్రులకు రెండు సీట్లు , విదేశాంధ్రులకు రెండు సీట్లు; పి.జి. ప్రోగ్రాంలలో రాష్ట్రేతరాంధ్రులకు నాలుగు సీట్లు , విదేశాంధ్రులకు నాలుగు సీట్లు సూపర్ న్యూమరరీ కోటా కింద కేటాయించబడతాయి.

అండర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలలో చేరిన విద్యార్థులకు నెలకు రూ. 400/-ల చొప్పున, పి.జి. కోర్సుల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ. 500/-ల చొప్పున స్టయిఫండ్ చెల్లించడం జరుగుతుంది. విదేశాంధ్ర విద్యార్థుల ప్రవేశం విషయంలో ఆయా దేశాల ప్రభుత్వాలు స్పాన్సర్ చేయాల్సి ఉంటుంది.

# 20. ఉపకార వేతనాలు

విశ్వవిద్యాలయంలోని పూర్తికాలిక బి.ఎఫ్.ఎ./ఎం.ఎ./ఎం.పి.ఎ./ఎం.సి.జె/పిహెచ్.డి. ప్రోగ్రాంలలోని బి.సి., ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసే అవకాశం ఉంది.

1. ఎస్.సి., ఎస్.టి., అభ్యర్థులకు – (తల్లిదండ్రుల, సంరక్షకుల సంవత్సరాదాయం రూ. 2.00లక్షల లోపు, బి.సి.లకు రూ. 1,00,000/-ల లోపు) కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ప్రవేశ సమయంలో సమర్పించిన మీదట బి.ఎఫ్.ఎ./ఎం.ఎ/ ఎం.పి.ఎ./ఎం.సి.జె./ ఎం.ఫిల్/పిహెచ్.డి. ప్రోగ్రాంలలో ప్రవేశం పొందిన అభ్యర్థులకు – పూర్తి ట్యూషను ఫీజు , స్పెషల్ ఫీజుల్లో మినహాయింపు ఉంటుంది. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సమర్పించని వారు పూర్తి ఫీజు చెల్లించి (వాపసు చేయడం వీలుపడదు) ప్రవేశం పొందాలి. ఒకసారి చెల్లించిన ఫీజు ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు చేయడం వీలుపడదు. ఎస్.సి. , ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకొన్నవారికి మాత్రమే ట్యూషన్ ఫీజు మంజూరయ్యే అవకాశం ఉంటుంది. అలా దరఖాస్తు చేసుకోని వారు ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది.

2. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇ.పి.పి. స్కాలర్‌షిప్ మంజూరు చేసినట్లయితే మొదటిసారి బి.ఎఫ్.ఎ/ఎం.ఎ./ఎం.పి.ఎ./ బి.సి.జె./ఎం.సి.జె/ ప్రోగ్రాంలలో చేరే విద్యార్థులకు మాత్రమే ఇ.పి.పి. స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. ఇతర విశ్వవిద్యాలయాల్లో ఇదివరకే గ్రాడ్యుయేట్ / పి.జి. ప్రోగ్రాంలు పూర్తి చేసి మరలా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే అదే స్థాయి గ్రాడ్యుయేట్ / పి.జి. ప్రోగ్రాంలలో ప్రవేశించే విద్యార్థులకు ఇ.పి.పి. ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరగదు. ఇతర కళాశాలల్లో గ్రాడ్యుయేట్ / పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలు మధ్యలో వదిలేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో తత్సమాన కోర్సులో చేరిన విద్యార్థులు గతంలోని ప్రోగ్రాంలకు వారు స్కాలర్‌షిప్ పొందలేదని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ నుంచి సర్టిఫికెట్ పొంది , దానిని విశ్వవిద్యాలయానికి సమర్పించాలి. అలా సమర్పించని విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు కాదు.

3. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అభ్యర్థుల వయోపరిమితికి లోబడి స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుంది.

# 21. యూనివర్సిటీ రీసెర్చి ఫెలోషిప్ (URF)

ఎం.ఫిల్. అభ్యర్థులకు ఏ విధమైన స్కాలర్ షిప్ రానివారికి శాఖకు ఇద్దరు చొప్పున మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి వారికి నెలకు1500 రూపాయలు చొప్పున ఫెలోషిప్ గానూ, సంవత్సరానికి 1000 రూపాయలు కంటింజెన్సీ గ్రాంటుగానూ విశ్వవిద్యాలయం మంజూరు చేస్తుంది. అయితే వారు మరే ఇతర స్కాలర్ షిప్స్ లను పొందకూడదు.

పిహెచ్.డి. అభ్యర్థులకు ఏ విధమైన స్కాలర్ షిప్ రాని వారికి శాఖకు నలుగురు చొప్పున మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి వారికి నెలకు2500 రూపాయలు చొప్పున ఫెలోషిప్ గానూ, సంవత్సరానికి 1500 రూపాయలు కంటింజెన్సీ గ్రాంటుగానూ విశ్వవిద్యాలయం మంజూరు చేస్తుంది. అయితే వారు మరే ఇతర స్కాలర్ షిప్స్ లను పొందకూడదు.

ప్రొగ్రాంలో చేరిన తేది నుండి ఎం.ఫిల్. విద్యార్థులకు 12 నెలల కాలానికి పిహెచ్.డి. విద్యార్థులకు 36 నెలల కాలానికి మాత్రమే విశ్వవిద్యాలయం ఫెలోషిప్ లు మంజూరు అవుతాయి.

ఇతర కళాశాలల్లో గ్రాడ్యుయేట్/పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు మధ్యలో వదిలేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో తత్సమాన కోర్సులో చేరిన విద్యార్థులు గతంలోని కోర్సులో వారు స్కాలర్ షిప్ పొందలేదని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ నుంచి సర్టిఫికెట్ పొంది, దానిని విశ్వవిద్యాలయానికి సమర్పించాలి. అలా సమర్పించని విద్యార్థులకు స్కాలర్ షిప్ మంజూరు కాదు.

# 22. విద్యార్థి వసతి గృహాలు (హాస్టళ్ళు)

విశ్వవిద్యాలయానికి హైదరాబాదు, శ్రీశైలం, రాజమండ్రి, కూచిపూడి ప్రాంగణాలలో హాస్టళ్ళు ఉన్నాయి. **హైదరాబాదు ప్రాంగణంలో యు.జి., పి.జి ప్రొగ్రాం లలో చేరే విద్యార్థులకు బాచుపల్లి హాస్టల్లో మాత్రమే వసతి సౌకర్యం కల్పించబడుతుంది** . ఈ హాస్టళ్ళలో పరిమిత సంఖ్యలో మాత్రమే అభ్యర్థులకు వసతి కల్పించడం జరుగుతుంది. ప్రొగ్రాంలలో ప్రవేశం పొందిన ప్రతి అభ్యర్థికి హాస్టల్ వసతి కల్పించడం వీలుపడదు. అంశకాలిక ప్రొగ్రాంలు / సాయంకాల కోర్సులు/ పేమెంట్ సీట్లలో చేరే విద్యార్థులకు, విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం గానీ, బస్‌పాస్ సౌకర్యం గానీ ఉండదు. ఉద్యోగం చేస్తున్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఉండదు.

ప్రతి విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ఆ విద్యాసంవత్సరం వార్షిక పరీక్షలు అయిపోయేవరకు మాత్రమే హాస్టల్ వసతి ఉంటుంది. వార్షిక పరీక్షలు అయిపోయిన తరువాత తదుపరి విద్యాసంవత్సరం ఆరంభం తేదీ వరకు హాస్టల్ మూసి వేయడమవుతుంది. విద్యార్థులకు మంజూరయ్యే ఉపకార వేతనం కంటే మెస్‌బిల్లు అధికం అయినట్లయితే అదనంగా అయిన మెస్‌బిల్లును విద్యార్థులు చెల్లించవలసి ఉంటుంది. ఆయా నెలల్లో మెస్‌బిల్లు వివరాలు నోటీసు బోర్డులో ఉంచడమౌతుంది. వారు వారంలోపుగా బిల్లు చెల్లించవలసి ఉంటుంది. అలా చెల్లించని వారికి హాస్టలు సౌకర్యం రద్దుచేయడమౌతుంది. ప్రతి నెలా తరగతులకు 75శాతం కన్నా తక్కువ హాజరైన అభ్యర్థులకు హాస్టలు సౌకర్యం , ఉపకార వేతనాలు రద్దవుతాయి. గత సంవత్సరంలో స్కాలర్‌షిప్ ద్వారా మంజూరైన మొత్తం పోగా మిగిలిన బకాయిలు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే తదుపరి సంవత్సరంలో హాస్టల్ వసతి కల్పించడమవు తుంది. పూర్తి బకాయిలు చెల్లించని విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వవిద్యాలయం ఎటువంటి సర్టిఫికెట్‌లను జారీచేయదు.

**గమనిక :**

1. 2008-09 విద్యా సంవత్సరం నుంచి విశ్వవిద్యాలయ హాస్టల్‌ను విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణం బాచుపల్లికి తరలించడమైంది. హాస్టల్ అడ్మిషన్స్ పొందే విద్యార్థులందరూ బాచుపల్లి హాస్టల్‌లోనే వసతి పొందవలసి ఉంటుంది.
2. ఏ సమయంలోనైనా హాస్టల్ నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడితే హాస్టలు మూసి వేసే హక్కు విశ్వవిద్యాలయానికి ఉన్నది. హాస్టల్‌లో నివసించే విద్యార్థులు నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణను పాటించవలసి ఉంటుంది. లేనట్లయితే అటువంటి వారిని హాస్టలు నుంచి తొలిగించే అధికారం విశ్వవిద్యాలయానికి ఉన్నది.
3. విశ్వవిద్యాలయం హాస్టల్స్ , విశ్వవిద్యాలయం గోడలపై మరియు తలుపులపై విద్యార్థులు ఎటువంటి వాల్‌పోస్టర్లను అతికించరాదు. నోటీసు బోర్డులపై మాత్రమే అతికించవచ్చు. విద్యార్థులు హాస్టల్‌లో కిరోసిన్/గ్యాస్/ఎలక్ట్రికల్ స్టౌలను ఉపయోగించరాదు మరియు ఇతర విద్యార్థులను రూముల లోనికి అనుమతించరాదు. ఇటువంటి వారికి హాస్టల్ వసతిని మరియు అడ్మిషన్‌ను రద్దుచేయడం జరుగుతుంది.
4. విద్యార్థులకు ఎలాంటి వైద్య ఖర్చులు విశ్వవిద్యాలయం చెల్లించదు.
5. **2021–22 విద్యా సంవత్సరం నుండి తరగతులు బాచుపల్లి ప్రాంగణంలో జరుగుతాయి.**

# 23. విశ్వవిద్యాలయ గ్రంథాలయం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయం హైదరాబాదులోని తెలుగు భవనంలో ఉంది. అలాగే శ్రీశైలం, రాజమండ్రి, వరంగల్, కూచిపూడిలలో పీఠాలవారీగా ప్రాంగణ గ్రంథాలయాలు పనిచేస్తున్నాయి.

గ్రంథాలయ నిబంధనల మేరకు ఆయా ప్రోగ్రాంలలో చేరిన పరిశోధక విద్యార్థులకు 5 టికెట్లను, పి.జి. విద్యార్థులకు నాలుగు టికెట్లను , ఇతర విద్యార్థులకు మూడు టికెట్లను గ్రంథాలయం జారీచేస్తుంది. విద్యార్థుల కోర్సు పూర్తయి సిద్ధాంత గ్రంథ ప్రతులు సమర్పిస్తున్నప్పుడు గానీ, గ్రంథాలయ ధరావత్తు వాపసు తీసుకోవాలనుకున్నప్పుడు గానీ తప్పనిసరిగా గ్రంథాలయం నుంచి నోడ్యూస్ సర్టిఫికెట్‌ను పొందాలి. గ్రంథాలయం నుంచి తీసుకున్న పుస్తకాలను గడువు తేదీ లోపల గ్రంథాలయానికి వాపసు చేయాలి లేదా గడువు పొడిగించుకోవాలి. గడువు తేదీ దాటితే గ్రంథాలయ నిబంధనల మేరకు అపరాధ రుసుము వసూలు చేయడమవుతుంది. అంశకాలిక అభ్యర్థులకు గ్రంథాలయ టిక్కెట్లు జారీచేయడం జరగదు. కాని వారు పరిశోధన విషయమై గ్రంథాలయాన్ని సందర్శించవచ్చు.

**పనివేళలు:**

కేంద్ర గ్రంథాలయం ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పనిచేస్తుంది. సెలవు రోజులలో (రెండవ శనివారం , ఆదివారం) ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు పనిచేస్తుంది.

**పఠన సామగ్రి:**

తెలుగు భాష, సాహిత్యం, లలితకళలు, జ్యోతిషం, జర్నలిజం మొదలైన విషయాలపై గ్రంథాలయంలో విలువైన గ్రంథాలు ఉన్నాయి. అలాగే కృష్ణాపత్రిక , భారతి, కళ, నాట్యకళ వంటి పాత పత్రికలు, ఇతర ప్రత్యేక సంచికలు అపురూపమైన అనేక గ్రంథాలు పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడేవి లభ్యమవుతున్నాయి.

**ప్రత్యేక సంకలనాలుః**

కేంద్ర గ్రంథాలయంలో 28 అరుదైన తాళ పత్ర గ్రంథాలుండడం విశేషం. వీటికి తోడుగా మెకంజీ కైఫీయత్తులు, బ్రౌన్ లేఖల సంపుటాలు గ్రంథాలయానికి ఉన్న అపూర్వ సంపదగా పేర్కొనవచ్చు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిలేఖాగారం (ఆర్కైవ్స్) వారి సహకారంతో కృష్ణాపత్రికల మైక్రోఫిల్మ్‌ను , నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (న్యూఢిల్లీ) వారి నుంచి ఆంధ్రపత్రిక మైక్రోఫిల్మ్‌ను ( ఏప్రిల్ 1914 నుంచి డిసెంబర్, 1940 వరకు) సేకరించి భద్రపరచడం మరో విశేషం.

**అధునాతన సామగ్రి:**

మైక్రోఫిల్మ్‌ను ఉపయోగించుకోవడానికి వీలుగా మైక్రోఫిల్మ్ రీడర్ సౌకర్యం ఉంది. అలాగే, చదువరులు తమకు అవసరమనిపించే పత్రాలను , నిర్ణీత రుసుం చెల్లించి, జిరాక్స్ చేయించుకునేందుకుగాను జిరాక్స్ యంత్రాన్ని సమకూర్చటమైంది.

**కంప్యూటరీకరణ :**

కేంద్ర గ్రంథాలయాన్ని కంప్యూటరీకరణ చేయటానికి ఇన్‌ఫ్లిబ్‌నెట్ వారి సహాయంతో తొమ్మిది కంప్యూటర్లను సమకూర్చటం జరిగింది. అలాగే, ఇంటర్నెట్ సౌకర్యం కూడా ఉంది. ప్రస్తుతం గ్రంథాలయంలోని పుస్తకాలకు డేటాబేస్ తయారుచేయటం పూర్తయింది. భవిష్యత్తులో గ్రంథాలయ కార్యకలాపాలనన్నింటిని కంప్యూటర్ల ద్వారానే నిర్వహించడానికి ప్రయత్నం జరుగుతున్నది.

**గమనిక:**

విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులు గ్రంథాలయం గురించి విపులంగా తెలుసుకోవడానికి 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయం – ఓ పరిచయం' అనే కరదీపికను గ్రంథాలయం నుంచి ఉచితంగా పొందవచ్చును.

## 2019-20 విద్యా సంవత్సరం ఎం.ఫిల్ కోర్సు సీట్ల వివరాలు

| క్ర.స | శాఖ/పీఠం | సీట్ల సంఖ్య |
|---|---|---|
| 1 | భాషాశాస్త్ర శాఖ | 06 |
| 2 | సంగీత శాఖ | 01 |
| 3 | నృత్య శాఖ | 05 |
| 4 | రంగస్థలకళలశాఖ | 03 |
| 5 | జానపదకళలశాఖ | 03 |
| 6 | జర్నలిజం శాఖ | 06 |
| 7 | జ్యోతిష్య –వాస్తు శాఖ | 04 |
| 8 | తెలుగుశాఖ, హైదరాబాదు | 03 |
| 9 | జానపద గిరిజన విజ్ఞాన పీఠం, వరంగల్ | 04 |
| 10 | చరిత్ర,సంస్కృతి పురావస్తుశాస్త్రపీఠం, శ్రీశైలం | 07 |

## 2020-21 విద్యా సంవత్సరం ఎం.ఫిల్ మరియు పిహెచ్.డి. కోర్సు సీట్ల వివరాలు

| క్ర.స | శాఖ/పీఠం | ఎం.ఫిల్ | పిహెచ్.డి |
|---|---|---|---|
| 1 | భాషాశాస్త్ర శాఖ | 06 | -- |
| 2 | సంగీత శాఖ | 01 | -- |
| 3 | నృత్య శాఖ | 05 | 07 |
| 4 | రంగస్థలకళలశాఖ | 03 | 04 |
| 5 | జానపద కళలశాఖ | 03 | 04 |
| 6 | జర్నలిజం శాఖ | 06 | 04 |
| 7 | జ్యోతిష్య –వాస్తు శాఖ | 04 | 04 |
| 8 | తెలుగు శాఖ, హైదరాబాదు | 03 | 06 |
| 9 | జానపద గిరిజన విజ్ఞాన పీఠం, వరంగల్ | 04 | 04 |
| 10 | చరిత్ర, సంస్కృతి పురావస్తుశాస్త్రపీఠం, శ్రీశైలం | 07 | 10 |

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నియమనిబంధనల ప్రకారం NET/SLET/JRF కలిగి ఉన్నవారికి సీట్లు కేటాయించిన తదుపరి మాత్రమే మిగిలిన వారికి ప్రవేశ పరీక్ష నిర్వహించ డం జరుగుతుంది.

NET/SLET/JRF ఉన్న వారిని కెటగిరి–'ఎ' గా భావించాలని, మిగతా వారిని కెటగిరి–'బి'గా భావించి, వారికి ప్రవేశ పరీక్ష 25 మార్కులకు (Research Methodology & core Subject, Time: 1 Hour) 25 మార్కులకు UGC మార్గనిర్దేశాలను అనుసరించి అంటే P.G.Level (Max.

10 Mrks – 70% and above: 10 Marks, 60% and upto lessthan 70%: 08 Marks, 50% and upto less than 60%: 06 Marks), Research Exposure (Mas. 10 Marks – Project fellow (in sponsored Research Projects) : 03 Marks per year of experience, Research Publication (as on the last date of application ) : 01 mark per paper), Research Proposal & Interview Performance (Max. 5 Marks) పరిగణించాలని తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నియమనిబంధనల్లో పేర్కొనడం జరిగింది. గతంలో ఎం.ఫిల్ నోటిఫికేషన్ (2017-18 & 2018-19)లో కూడా ఈ నిబంధనలను వర్తింపచేయడం జరిగింది. కావున, ప్రస్తుతం జారీ చేసే ఎం.ఫిల్ మరియు పిహెచ్.డి. ప్రోగ్రాంలకు కూడా ఈ నియమనిబంధనలు వర్తిస్తాయి.

2019-20 విద్యా సంవత్సరం ఎం.ఫిల్ ప్రోగ్రాంకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2018-19 విద్యా సంవత్సరం మరియు అంతకంటే ముందు పిజీ ప్రోగ్రాంలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు.

2020-21 విద్యా సంవత్సరం ఎం.ఫిల్ మరియు పిహెచ్.డి. ప్రోగ్రాంలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2019-20 విద్యా సంవత్సరం మరియు అంతకంటే ముందు పిజీ కోర్సులో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు.

# ఎం.ఫిల్. ప్రోగ్రాంలో ప్రవేశం, నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు

యు.జి.సి. రెగ్యులేషన్ – 2016 ఆధారంగా ఎం.ఫిల్. ప్రోగ్రాంలకు సంబంధించి రూపొందించిన విధివిధానాలు.

1. సంబంధిత ఎం.ఎ. లో 55 శాతం (ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు 50 శాతం) మార్కులతో ప్రవేశ పరీక్ష ద్వారా ఎం.ఫిల్. కోర్సులో చేరవచ్చు. ప్రవేశ పరీక్షలో ఓపెన్ మరియు బి.సి. అభ్యర్థులకు 50 శాతం (ఎస్.సి., ఎస్.టి. , వికలాంగులకు విద్యార్థులకు 40 శాతం) మార్కులు పొందిన అభ్యర్థులు ఎం.ఫిల్ కోర్సులో ప్రవేశానికి అర్హులు.

2. ముందుగా నిర్ణయించిన ఎం.ఫిల్. సీట్ల సంఖ్యను మాత్రమే నింపాలి. పర్యవేక్షకుల స్పెషలైజేషన్, విద్యార్థుల పరిశోధనాసక్తి, పర్యవేక్షకుల వద్ద అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య ఆధారంగా , పద్ధతి ప్రకారం విద్యార్థులను పర్యవేక్షకులకు కేటాయించవలసి ఉంటుంది.

3. ఎం.ఫిల్. కోర్సుకు ఒక సంవత్సరం కాల పరిమితిని పాటించవలసి ఉంటుంది.

4. ఎం.ఫిల్. కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు పరిశోధకవ్యాసం సమర్పించడానికి కాలపరిమితి పన్నెండు నెలలు. ఈ కాల పరిమితిలో పరిశోధకవ్యాసం సమర్పించడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులు కాల పరిమితికి ఒక నెల ముందుగానే పరిశోధకవ్యాసం సమర్పించవచ్చు. దీనివల్ల విద్యార్థులకు తదుపరి సంవత్సరం ఫీజు చెల్లించవలసిన అవసరం ఉండదు.

5. అనివార్య కారణాల వల్ల నిర్దేశించిన పన్నెండు నెలల కాలంలో పరిశోధకవ్యాసం సమర్పించలేని విద్యార్థులు అభ్యర్థించిన పిదప పర్యవేక్షకులు, శాఖాధిపతి/కేంద్రాధిపతి, పీఠాధిపతి ఆమోదంతో పరిశోధకవ్యాసం సమర్పించడానికి ఆరు మాసాల చొప్పున రెండు పర్యాయాలు గడువు పొడిగించవచ్చు. అయితే పొడిగించిన కాలానికి ఫీజు చెల్లించవలసి ఉంటుంది. పొడిగించిన కాలంలో సదరు విద్యార్థి అంశకాలిక విద్యార్థిగా పరిగణించడం జరుగుతుంది. ఆ విద్యా సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించవలిసిఉంటుంది.

6. అందుబాటులో ఉన్న పర్యవేక్షకుల సంఖ్య ఆధారంగా ప్రతి సంవత్సరం ముందుగానే ఎం.ఫిల్. విద్యార్థుల సంఖ్యను విశ్వవిద్యాలయం నిర్ణయించుకోవాలి. ఎం.ఫిల్. సీట్ల సంఖ్యను ముందుగానే నిర్ణయించి విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా, పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించాలి. అందుబాటులో ఉన్న ఎం.ఫిల్. సీట్ల సంఖ్యను విస్తృతంగా ప్రచారం చేసి రె గ్యులర్‌గా ప్రవేశాలు కల్పించాలి.

7. ఎం.ఫిల్. ప్రవేశాలలో రాష్ట్రప్రభుత్వ రిజర్వేషన్ విధానాన్ని పాటించాలి.

8. ఎం.ఫిల్. కోర్సుకు ఒక సెమిస్టర్ కోర్స్ వర్క్ ఉంటుంది.

9. ఎం.ఫిల్. విద్యార్థులు కోర్సులో చేరిన తేదీ నుంచి ఆరు మాసాల లోపు పార్ట్–1 పరీక్ష రాయవలసి ఉంటుంది.

10. ఎం.ఫిల్. పార్ట్ – 1 పరీక్షకు ఏ విద్యార్థి అయినా ఫీజు చెల్లించి అనివార్య కారణాల వల్ల పరీక్షకు హాజరు కానట్లయితే లేదా ఫెయిల్ అయినట్లయితే ఆ తరువాతి విద్యాసంవత్సరంలో నిర్వహించే పార్ట్ – 1 పరీక్షకు ఒక్కసారి మాత్రమే అనుమతించడమవుతుంది. అలా అనుమతించిన రెండవ విద్యా సంవత్సరానికి వీరు ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజు చెల్లించవలసి ఉంటుంది.

11. ఎం.ఫిల్. కోర్సు పాఠ్యాంశాల్లో విధిగా ఈ కింది నాలుగు అంశాలు ఉండాలి. అంటే అవసరమైన పక్షంలో తదనుగుణంగా ఇప్పుడున్న సిలబస్‌ని సవరించుకోవాలి. ఇందులోని మొదటి మూడు అంశాలు పేపర్ – 1 లోనూ, నాలుగవ అంశం పేపర్ – 3 లోనూ చేర్చవలసి ఉంటుంది.

అ) పరిశోధన పద్ధతులు

ఆ) పూర్వ పరిశోధనల సమీక్ష

ఇ) కంప్యూటర్ల అనువర్తనం

ఈ) పరిమాణాత్మక (క్వాంటిటేటివ్) విశ్లేషణ

12. పరిశోధకవ్యాస రచనలో ముందుకు సాగటానికి పార్ట్-1 పరీక్షలో కనీసం 55 శాతం మార్కులు పొందాలి.

13. ఎం.ఫిల్ లో మళ్ళీ నమోదు చేసుకోవడం (రీ-రిజిస్ట్రేషన్)

ఎం.ఫిల్. మొదటి భాగం పార్ట్-1లో ఉత్తీర్ణులైనవారు మాత్రమే తిరిగి నమోదుకు అర్హులు.

ఎం.ఫిల్ విద్యార్థులు వారు కోర్సులో చేరిన తేదీ నుండి నిర్ణీత గడువు లోపల (అనగా కోర్సు కాలపరిమితి 12 నెలలు + నిబంధనల మేరకు పొడిగించే కాలం 6 నెలలు + 6 నెలలు) సిద్ధాంతవ్యాసం సమర్పించని వారు ఆ వెనువెంటనే రెండు నెలలలోపు రీ-రిజిస్ట్రేషన్ కు అభ్యర్థించాలి. అటువంటి వారి దరఖాస్తును పర్యవేక్షకులు, శాఖాధిపతి మరియు పీఠాధిపతి ధ్రువీకరణల ప్రకారం తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది. వీరు నిబంధనల మేరకు రీ-రిజిస్ట్రేషన్ ఫీజు, ట్యూషన్ ఫీజులు విశ్వవిద్యాలయానికి చెల్లించాలి. ఆ కాలపరిమితి దాటిన పిదప వచ్చే దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోను అనుమతించడం జరగదు. రీ-రిజిస్ట్రేషన్ పొందిన కాలం నుంచి ఒక సంవత్సరంలోపుగా సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించాలి.

14. ఎం.ఫిల్. కోర్సులో చేరిన విద్యార్థులు వారి పర్యవేక్షకులతో ఎల్లప్పుడు సత్సంబంధాలు కలిగి ఉండాలి.

15. ఈ కింది పరిస్థితుల్లో ఎం.ఫిల్. కోర్సులో ప్రవేశం రద్దవుతుంది.

అ) విద్యార్థి తన ప్రవేశాన్ని రద్దు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నప్పుడు

ఆ) విద్యార్థి కోర్సులో శ్రద్ధ వహించక ఎటువంటి పురోగతి చూపించనప్పుడు

ఇ) పర్యవేక్షకుల అనుమతి లేకుండా కోర్సు మానివేసినప్పుడు

ఈ) అనుమతి పొందకుండా ఉద్యోగం చేస్తున్నప్పుడు

ఉ) గడువు లోపల పరిశోధకవ్యాసం సమర్పించలేక పోయినప్పుడు

ఊ) విద్యార్థి ప్రవర్తన విశ్వవిద్యాలయ నియమ నిబంధనల మేరకు లేనప్పుడు

ఎ) పార్ట్ - 1 పరీక్ష నిర్ణీత గడువు లోపల ఉత్తీర్ణులు కానప్పుడు

16. ఎం.ఫిల్. విద్యార్థులు పరిశోధకవ్యాసం సమర్పించడానికి ముందు ముసాయిదా పరిశోధకవ్యాసాన్ని తయారు చేసి T.A.C., ఆయా శాఖల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థుల సమక్షంలో దానిపై సెమినార్ ఇవ్వాలి. దానిపై చర్చజరిగి, అందులో వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా పర్యవేక్షకుడు అనుమతించిన మార్పులు , చేర్పులతో పరిశోధకవ్యాసం శుద్ధప్రతిని తయారు చేయాలి.

17. ఎం.ఫిల్. పరిశోధకవ్యాసం 100 పేజీలకు (పదాలకు) తక్కువకాకుండా ఉండాలి. ప్రతి విద్యార్థి తన పరిశోధకవ్యాసం ఎ4 సైజులో నాలుగు ప్రతులు పరిశోధక గ్రంథాలు ప్రచురించే ప్రామాణిక పద్ధతిలో డి.టి.పి. చేయించి సమర్పించాలి. పరిశోధకవ్యాసం సమర్పించేటప్పుడే పరిశోధకవ్యాసంతో పాటు ఒక సాఫ్ట్ కాపీ (soft copy) సి.డి.ని కూడా విశ్వవిద్యాలయానికి సమర్పించాలి.

18. పరిశోధకవ్యాసం మొత్తంగా గానీ, దానిలో కొన్ని భాగాలు గానీ మరే ఇతర డిగ్రీల కోసం గానీ, డిప్లొమాల కోసం గానీ సమర్పించి ఉండకూడదు.

19. పరిశోధకవ్యాసం తెలుగులో గానీ, ఇంగ్లీషులో గానీ ఉండవచ్చు. సంస్కృత శాఖ విద్యార్థులవి సంస్కృతంలో కూడా ఉండవచ్చు.

20. పరిశోధకవ్యాసం సమర్పించే సమయంలో పీఠం నిర్దేశించే ధ్రువపత్రాలతో పాటు విశ్వవిద్యాలయానికి చెల్లించవలసిన ఫీజులన్నీ చెల్లించినట్లు, గ్రంథాలయానికి గానీ, హాస్టల్‌కు గానీ ఎటువంటి బకాయిలు లేనట్లు ధ్రువీకరణ పత్రం విధిగా సమర్పించాలి.

21. ఎం.ఫిల్. పరిశోధకవ్యాసాన్ని పర్యవేక్షకుడు , ఒకరు బయటి నిపుణుడు మూల్యాంకనం (ఎవాల్యుయేట్ ) చెయ్యాలి.

22. ఎం.ఫిల్. పరిశోధకవ్యాసాలపై నిపుణుల నుంచి సానుకూలమైన నివేదికలు అందిన వెంటనే విద్యార్థులకు ఓపెన్ వైవా నిర్వహించవలసి ఉంటుంది.

23. ఎం.ఫిల్. డిగ్రీ అవార్డయిన తర్వాత డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు "యు.జి.సి. రెగ్యులేషన్స్ – 2016" లో పేర్కొన్న మార్గదర్శక సూత్రాలను అనుసరించి డిగ్రీలు ఇస్తున్నట్లుగా ప్రొవిజనల్ సర్టిఫికెట్ లో పేర్కొనవలసి వుంటుంది.

24. ఇన్‌ఫ్లిబ్‌నెట్ వెబ్‌సైట్‌లో పెట్టడానికి వీలుగా పరిశోధకవ్యాసం సాఫ్ట్ కాపీని (soft copy) విశ్వవిద్యాలయం పట్టా ప్రదానం చేసిన 30 రోజులలోగా విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘానికి విశ్వవిద్యాలయం సమర్పించాలి.

**Ph.D.Admission and other Rules & Regulations with effect from 2017-2018**

1. తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాలలో ఆర్ట్స్, కామర్స్, మేనేజ్ మెంట్, విద్య, న్యాయశాస్త్రం, సామాజిక శాస్త్రాలు, ప్రాచీన భాషలు, వి జ్ఞానశాస్త్రం, టెక్నాలజీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, ఇన్ఫర్ మేటిక్స్, లలితకళలు, ఆర్కిటెక్చర్ మరియు భవిష్యత్తులో ప్రకటించే వివిధ విషయాలలో పిహెచ్.డి డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి కింద పేర్కొన్న మరియు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరించడం జరుగుతుంది. ఎం.ఫిల్ /పిహెచ్.డి డిగ్రీలను ప్రదానం చేయడానికి ఈ కనీస నియమ నిబంధనలు కింద పేర్కొన్న విధానం అనుసరించడం జరుగుతుంది.
2. పిహెచ్.డి కోర్సులో ప్రవేశానికి అర్హత. అన్ని విభాగాలలోను, పిహెచ్.డి రిజిస్ట్రేషను /ప్రవేశం పొందడానికి అర్హతాప్రమాణాలు.

2.1. అభ్యర్థి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పోస్టు గ్రాడ్యుటేడు డిగ్రీ పొంది ఉండాలి లేదా దూరవిద్య పద్ధతిలో (ఇంజనీరింగ్ /టెక్నాలజీ విభాగాలకు ఇదివర్తించదు) సంబంధిత సబ్జక్టులో లేదా అనుబంధ సబ్జక్టులో 55% మార్కులకు తక్రువకాకుండా లేదా తత్సమానమైన సిజిపిఏ (CGPA)తో పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పొంది ఉండాలి. (ఎస్.సి /ఎస్.టి/పిహెచ్ అభ్యర్థులు 50 % మార్కులకు తగ్గకుండా లేదా తత్సమాన సిజిపిఏ పొంది ఉండాలి). ఒకవేళ పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీ ఫలితాలు మార్కుల కార్డులు/ట్రాన్స్ క్రిప్ట్ లలో గ్రేడ్లు /క్రెడిట్లు/కుములేటివ్ గ్రేడ్ పాయింట్ ఏవరేజ్ లో ఇచ్చినట్లయితే ఆ గ్రేడ్లను /పాయింట్లను మార్కుల శాతంలోకి మార్చి కనీస అర్హత ప్రమాణాలను అంచనా వేయడం జరుగుతుంది.

మరియు

2.2. సంబంధిత విషయం (సబ్జక్టులో)లో అభ్యర్థి ఏదేని జాతీయ స్థాయి సంస్థ అంటే యుజి సి, సిఎస్ఐఆర్, ఐసిఎఆర్, ఐసిఎంఆర్ డిబిటి (UGC, CSIR, ICAR, ICMR, DBT) వంటివి నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్ష ద్వారా పరిశోధన ఫెలోషిప్ పొంది ఉండాలి. లేదా సంబంధిత అధికారుల అనుమతి పొందిన టీచర్ ఫెలోషిప్ అభ్యర్థులైనా అయి ఉండాలి.

లేదా

2.3. సంబంధిత విషయంలో యుజిసి నెట్ /సిఎస్ఐఆర్ నెట్ /సెట్ – టిఎస్/ఎపి/జెస్ట్/గేట్/జిపిఏటి పరీక్షలో కృతార్థులై ఉండాలి.

లేదా

2.4. రెగ్యులర్ విధానంలో సంబంధిత విషయంలో ఎం.ఫిల్ డిగ్రీ పొంది ఉండాలి.

2.1 నుంచి 2.4 వరకు నియమాల్లో చెప్పిన అర్హతలు ఒకటి లేదా అంతకన్న ఎక్కువగా కలిగిన అభ్యర్థికి పిహెచ్.డి కోర్సులో ప్రవేశం లభిస్తుందని హామీ లేదు. సంబంధిత శాఖలోని పరిశోధన పర్యవేక్షకుల వద్ద ఉన్న ఖాళీలను బట్టి, అభ్యర్థుల విద్యాత్మక రికార్డును బట్టి, పిహెచ్.డి ప్రవేశాలకు జరిగే మౌఖిక పరీక్షలో అభ్యర్థి కనబరిచే ప్రతిభను బట్టి ఇది నిర్ధారితమవుతుంది.

2.5. విదేశీ విద్యార్థికి ప్రవేశార్హత. విదేశాలలో పిజి కోర్సు చేసిన విద్యార్థి /భారతదేశంలోని విశ్వవిద్యాలయంలో పిజి చేసిన విద్యార్థికి పిహెచ్.డి ప్రవేశార్హతను పిజిలో విద్యార్థి చదివిన పాఠ్యప్రణాళిక, దానిలోని విషయాన్ని బట్టి సంబంధిత సబ్జక్టుకు చెందిన పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ నిర్ణయిస్తుంది.

తరువాత అతడు /ఆమె సంబంధిత విభాగంలోని డీన్ కు సమగ్రమైన పరిశోధన ప్రతిపాదనతో పాటుగా దరఖాస్తును సమర్పించాలి. విశ్వవిద్యాల విదేశీ సంబంధాల అధికారి అనుమతించిన తర్వాత పిహెచ్.డి కోర్సులో ప్రవేశం లభిస్తుంది. 2.2. నుంచి 2.4 నియమాలలో పేర్కొన్న పరీక్షను విదేశీ విద్యార్థులు పాసవనవసరం లేదు.

## 3. పిహెచ్.డి ప్రవేశాలు:

3.1. పిహెచ్.డి కోర్సులకు విశ్వవిద్యాలయం దరశాస్తులు ఆహ్వానించినపుడు అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు పత్రంతో పాటుగా నిర్దేశిత ఫీజును చెల్లించి దరఖాస్తు సమర్పించాలి. ఖాళీలనుబట్టి డిపార్ట్ మెంటల్ రిసెర్చ్ కమిటీ అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించి పిహెచ్.డి మౌఖిక పరీక్షకు అభ్యర్థులను పిలుస్తుంది.

3.2. పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ. పిహెచ్.డి కోర్సులోకి అభ్యర్థులను ఎంపిక చేయడానికి ప్రతి సబ్జక్టులోను అభ్యర్థులను ఎంపిక చేయడానికి ప్రతి సబ్జక్టులోను ‘‘పిహెచ్.డి అడ్మిషన్

కమిటీ'' ఉంటుంది. సంబంధిత సబ్జక్టుకు చెందిన పీఠాధిపతి ఛైర్ పర్సన్ గా వ్యవహరిస్తారు. శాఖాధిపతి, బిఓఎస్ ఛైర్ పర్సన్, శాఖలోని ముగ్గురు సీనియర్ పిహెచ్.డి పర్యవేక్షకులు సభ్యులుగా ఉంటారు. ఒకవేళ సంబంధిత శాఖలో గుర్తింపు పొందిన పర్యవేక్షకులు లేని పక్షంలో పర్యవేక్షకులుగా గుర్తింపు పొందిన వారిని అనుబంధ సబ్జక్టు నుంచి గాని బయటి విషయ నిపుణుల నుంచి గాని పీఠాధిపతి చేర్చవచ్చు. విశ్వవిద్యాలయాలు పై విధంగా కాకుండా తమ విధి విధానాల ద్వారా స్వంతంగా పిహెచ్.డి ప్రవేశా కమిటీ నియమించుకోవచ్చు.

## 3.3. పిహెచ్.డి కోర్సు ప్రవేశం/రిజిస్ట్రేషన్ కింద పేర్కొన్న రెండు రకాలుగా జరుగుతుంది.

3.3.1. **మొదటి వర్గం** (రిసెర్చ్ ఫెలోషిప్ పొందినవారు)

మొదటి రకానికి చెందిన అభ్యర్థులు – జాతీయస్థాయి పరీక్షలో అంటే యుజిసి, సిఎస్ఐఆర్, ఐసిఎఆర్, ఐసిఎంఆర్,డిబిటి మొదలగు సంస్థలు నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో రిసెర్చ్ ఫెలోషిప్ పొంది ఉండాలి. లేదా టీచర్ ఫెలోషిప్ ఉన్న అభ్యర్థులైతే సంబంధిత అధికారుల అనుమతి పొంది ఉండాలి ఈ అభ్యర్థులకు నేరుగా పిహెచ్.డి కోర్సులో ప్రవేశం కల్పిస్తారు.

ఈ అభ్యర్థులను పిహెచ్.డి కోర్సులో చేర్చుకునే విధానం.

ఎ) మొదటి రకానికి చెందిన అభ్యర్థులకు పిహెచ్.డి కోర్సులో ప్రవేశం కల్పించడానికి సంబంధిత పీఠాధిపతి ఒక విద్యా సంవత్సరంలో రెండు సార్లు ప్రకటన ఇస్తారు.

బి) రిసెర్చ్ ఫెలోషిప్ ఉన్న అభ్యర్థి తన దరఖాస్తును పూర్తిచేసి, సమగ్రమైన పరిశోధన ప్రతిపాదనతో పాటుగా సంబంధిత పీఠాధిపతికి సమర్పించాలి.

సి) అటువంటి అభ్యర్థులకు పిహెచ్.డి అడ్మిషన్ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో అభ్యర్థి ప్రతిభకు సంతృప్తి చెందినపుడు కమిటీ అతడు /ఆమెకు పరిశోధన పర్యవేక్షకుడిని నియమిస్తుంది. ఫెలోషిప్ ఉన్నవారికన్న ఖాళీలు తక్కువ ఉంటే, అర్హమైన పిజి పరీక్షలో వచ్చిన మార్కుల శాతాన్ని బట్టి మెరిట్ జాబితా తయారు చేస్తారు.

డి) పీఠాధిపతి సంబంధిత శాఖలతో సంప్రదించి పరిశోధన పర్యవేక్షకులకు అభ్యర్థులను కేటాయిస్తారు.

ఇ) అభ్యర్థులు ఒక సెమెస్టర్ పిహెచ్.డి కోర్సు వర్క్ చేయాలి. దీనిలో సిద్ధాంతం (థీయరీ) పేపర్లు రెండు ఉంటాయి. ఈ పిహెచ్.డి. కోర్సువర్క్ పరీక్షలో అభ్యర్థి ఉత్తీర్ణుడవ్వాలి.

ఎఫ్) మొదటి వర్గానికి చెందిన పిహెచ్.డి కోర్సులో చేరిన అభ్యర్థులు పూర్తికాలిక పరిశోధక విద్యార్థులుగా ఉండాలి.
(చూడండి–పూర్తికాలిక, పాక్షిక పరిశోధక విద్యార్థులకు సంబంధించిన నియమాలు–5)

### 3.3.2. రెండవ వర్గం అభ్యర్థులు:

యుజిసి–నెట్ /సిఎస్ఐఆర్–నెట్ /సెట్–టిఎస్ /ఏపి /జెస్ట్ /గేట్ /జిపిఏటి పరీక్షలలో సంబంధిత విషయాలలో అర్హులైనవారు లేదా సంబంధిత విషయంలో రెగ్యులర్ పద్ధతిలో ఎం.ఫిల్ డిగ్రీ పొందినవారు రెండవరకం అభ్యర్థులు.

ఈ అభ్యర్థులకు పిహెచ్.డి కోర్సులో ప్రవేశం లభించే విధానం.

ఎ) విశ్వవద్యాలయం రెండవవర్గం అభ్యర్థులు పిహెచ్.డి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొనమని ప్రకటన జారీ చేస్తుంది. పీఠాధిపతి సంబంధిత శాఖకు దరఖాస్తులను పంపి అభ్యర్థి అర్హతలను పరిశీలింపజేస్తారు. అర్హులైన అభ్యర్థులను పిహెచ్.డి ప్రవేశ కమిటీ మౌఖిక పరీక్షకు పిలుస్తుంది.

బి) ఈ మౌఖిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమగ్రమైన పరిశోధన ప్రతిపాదన సమర్పించాలి.

సి) ప్రతి అభ్యర్థిని పరిశోధన ప్రతిపాదనకు సంబంధించి, సంబంధిత విషయంలో పరిజ్ఞానానికి సంబంధించి ప్రశ్నలు వేసి పరీక్షిస్తారు. అభ్యర్థి సంతృప్తికరంగా సమాధాన మిస్తే, ఎంపిక అయిన పక్షంలో అభ్యర్థికి పరిశోధన పర్యవేక్షకుడిని కేటాయించవలసిందిగా కమిటీ సిఫారసు చేస్తుంది.

3.3.3. రెండవవర్గం అభ్యర్థుల ప్రవేశ అర్హతా ప్రమాణాలు. విద్యాత్మక ప్రతిభకు, పోటీ పరీక్షలకు, మౌఖిక పరీక్షలలో కనబరిచిన ప్రతిభకు మొత్తం కలిపి 50 మార్కులు. వాటి విభజన కింద విధంగా ఉంటుంది.

పిజిస్థాయిలో విద్యాత్మక ప్రతిభ (గరిష్ఠ మార్కులు 10)

70% ఆపైన 10

60% – 70 % కన్న తక్కువ 08

50% – 60 % కన్న తక్కువ 06

పోటీ పరీక్షలు (గరిష్ఠ 25 మార్కులు)

యుజిసి–నెట్/సిఎస్ఐఆర్–నెట్/గేట్/జిపిఏటి : 25 మార్కులు

సెట్–టిఎస్/ఏపి/జెస్ట్/ఎం.ఫిల్ : 20 మార్కులు

(ఎం.ఫిల్ ను రెగ్యులర్ పద్ధతిలో చేసి ఉండాలి)

ఒకవేళ అభ్యర్థి గనుక ఒక పరీక్షలోకన్న ఎక్కువ పరీక్షల్లో అర్హత సాధించిన పక్షంలో గరిష్ఠ మార్కులున్న పరీక్షను మార్కులు వేయడానికి గ్రహించడం జరుగుతుంది.

పరిశోధన అనుభవం : (గరిష మార్కులు 10)

ప్రాజెక్టు ఫెలో : ఒక ఏడాది అనుభవానికి 03 మార్కులు

(ప్రాయోజిత పరిశోధన ప్రాజెక్టులు)

పరిశోధనాత్మక ప్రచురణలు: ఒక్కో పత్రానికి 01 మార్కు

(దరఖాస్తు చేసే చివరి తేదీ నాటికి)

(పరిశోధనాత్మక ప్రచురణలు యుజిసి గుర్తింపు పొందిన ఐఎస్ఎస్ఎన్ /ఐఎస్ బిఎన్ నంబర్లున్న జర్నల్స్ లోనివై ఉండాలి)

పరిశోధన ప్రతిపాదన మరియు మౌఖిక పరీక్షలో ప్రతిభ– (గరిష్ఠ మార్కులు 05)

**గమనిక:** పొందిన మొత్తం మార్కులు సమానంగా ఉంటే అర్హతా పరీక్షలో అత్యధిక శాతం మార్కులు వచ్చిన అభ్యర్థికి ప్రవేశం లభిస్తుంది. అప్పుడు కూడా ప్రతిష్టంభన ఏర్పడితే వయసులో ఎవరు పెద్దవారైతే వారికి ప్రవేశం లభిస్తుంది.

### 3.4. పిహెచ్.డి ప్రవేశానికి ఇతర నియమాలు:

ఎ) ఆ ఏడాదిలో ప్రతి సబ్జక్టుకు పిహెచ్.డి ప్రవేశానికి మొత్తం ఖాళీలను పీఠాధిపతి ప్రకటిస్తారు. మొదటి రకం కింద పిహెచ్.డి ప్రవేశాలు పూర్తిగానే మిగిలిన సీట్లను రెండవవర్గం అభ్యర్థులతో పైన తెలిపిన పద్ధతిలో సీట్లు నింపుతారు.

బి) రెండవవర్గం విద్యార్థులకు తెలంగాా రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నియమాల ప్రకారం పిహెచ్.డి కోర్సులో ప్రవేశం కల్పించడం జరుగుతుంది. రిజిర్వేషను కోసం శాఖను ఒక యూనిట్ గా పరిగణిస్తారు.

సి) పిహెచ్.డి కోర్సులో చేరిన రెండవవర్గం అభ్యర్థులు పూర్తికాలిక లేదా అంశకాలిక పరిశోధక విద్యార్థులుగా ఉండవచ్చు.

(పూర్తికాలిక, అంశకాలిక పరిశోధక విద్యార్థులకు సంబంధించిన నియమాలను నియమం-5లో చూడవచ్చు).

## 3.5. వృత్తి నిపుణలు, విదేశీ స్కాలర్ల విద్యార్థుల పిహెచ్.డి ప్రవేశాలు

ఎ) విదేశీ విద్యార్థులు: విశ్వవిద్యాలయ విదేశీ సంబంధాల అధికారి (UFR) లేదా విశ్వవిద్యాలయంలో ఇటువంటి వ్యవహారాలు చేసే అధికారి మరియు సంబంధిత డిపార్ట్మెంటల్ రిసెర్చ్ కమిటీ చేసిన  సిఫారసులను ఆధారం చేసికొని ఇద్దరు అర్హులైన విదేశీ స్కాలర్లకు సీట్లు కేటాయిస్తారు. వీరిని ఒక్కో పర్యవేక్షకుడికి సూపర్ న్యూమరరీ పద్ధతిలో  కేటాయించవచ్చు.

బి) కార్పొరేట్/పారిశ్రామిక నిపుణులు ఇతర అధికారులు మొదలగు వారు:

ప్రభుత్వం /కార్పొరేటు/పరిశ్రమలు మరియు విశ్వవిద్యాలయం మధ్య సహకారం పెంపొందించే ఉద్దేశంతో కింద పేర్కొన్న వర్గాల నుంచి ఒక్క అర్హుడైన అభ్యర్థిని ప్రతి పర్యవేక్షకుడికి సూపర్ న్యూమరరీ పద్ధతిలో కేటాయించవచ్చు.

1. జాయింట్ సెక్రటరీ హోదాకు తగ్గని ప్రభుత్వ ఉద్యోగులు.

2. జాతీయస్థాయి శాస్త్రీయ సంస్థలలోని సైంటిస్ట్-ఎఫ్ కన్న తక్కువ ర్యాంకులో లేని సైంటిస్టులు/పరిశోధకులు.
3. జాతీయ / రాష్ట్ర స్థాయి ప్రముఖ ప్రభుత్వరంగ సంస్థలలో జనరల్ మేనేజర్ ర్యాంకుకు తక్కువకాని వృత్తినిపుణులు.
4. సర్వీసులు ఉన్న రక్షణ సిబ్బంది వింగ్ కమాండర్ /కెప్టెన్ (నేవీ)/కల్నల్ స్థాయి ర్యాంకుకు తగ్గని వారు.
5. టర్నోవరు రూ.100 కోట్లకు తగ్గని  ప్రయివేటు సంస్థలలో పనిచేస్తున్న వైస్ ప్రెసిడెంట్ హోదాకు తగ్గని వారు.
6. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి హోదాలో పనిచేస్తున్న న్యాయమూర్తులు.

ఈ అభ్యర్థులు సంబంధిత విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు ఫీజులను చెల్లించవలసివుంటుంది.

ఈ అభ్యర్థులు పరిశోధన ప్రతిపాదన మరియు సంబంధిత ధ్రువపత్రాలను పీఠాధిపతికి సమర్పించిన పిమ్మట డిపార్ట్ మెంటల్ రిసెర్చ్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రవేశం ఉంటుంది.

ఈ రెండు వర్గాల అభ్యర్థులకు 2.2 నుంచి 2.4 వరకు గల నిబంధనలలో పేర్కొన్న అర్హత పరీక్షలు అవసరం లేదు.

## 4. పరిశోధన పర్యవేక్షకులకు పరిశోధకులను కేటాయించడం:

4.1. విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు పరిశోధన పర్యవేక్షకులుగా గుర్తింపు పొందిన పూర్తికాలిక బోధన సిబ్బంది మాత్రమే పర్యవేక్షకులుగా వ్యవహరించగలరు. ఎక్స్ టర్నల్ పర్యవేక్షకు(External Supervisors) లకు అనుమతి ఉండదు. అయితే విభాగాంతర విషయాలలో (Inter disciplinary areas) పరిశోధనకు అవసరమైనపుడు, అదే విశ్వవిద్యాలయంలోని ఇతర శాఖల నుంచికాని, సంబంధిత శాఖ అనుమతితో ఇతర విశ్వవిద్యాలయాలు /సంస్థల నుండి పర్యవేక్షకుడిని అనుమతిస్తారు.

4.2. ఎంపిక చేసిన పరిశోధకులకు పర్యవేక్షకులను కేటాయించే విషయంలో పర్యవేక్షకుని వద్ద అప్పటికే పరిశోధన చేస్తున్న పరిశోధకుల సంఖ్య, పర్యవేక్షకుల విషయ నిపుణత, మౌఖిక పరీక్షలో అభ్యర్థి వెల్లడించిన పరిశోధన విషయాసక్తులను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

4.3. ప్రొఫెసర్ అయిన పరిశోధన పర్యవేక్షకుడు /సహ పర్యవేక్షకుడు ఏకకాలంలో ఎనిమిది మంది (8) పిహెచ్.డి. పరిశోధకులకు మాత్రమే పరిశోధన పర్యవేక్షకుడిగా ఉండగలరు. అసోసియేట్ ప్రొఫెసర్ ఏకకాలలంలో ఆరుగురు (6) పిహెచ్.డి విద్యార్థులకు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏకకాలంలో నలుగురు (4) పిహెచ్.డి. విద్యార్థులకు పర్యవేక్షకులుగా ఉండగలరు.

4.4. నిబంధన 3.5 మేరకు ఎంపిక చేసిన సూపర్ న్యూమరరీ కోటాలో రీసెర్చ్ స్కాలర్లను పర్యవేక్షకుడికి అదనపు సీటుగా కేటాయించవచ్చు.

4.5. ఒక విద్యా సంవత్సరంలో పిహెచ్.డి. అడ్మిషన్ కమిటీ ఒక పర్యవేక్షకుడికి వారికి నిర్దేశించిన గరిష్ఠ సంఖ్యలో సగానికి మించి ఎక్కువ మంది పరిశోధకులను కేటాయించరాదే.

4.6. పర్యవేక్షకులకు కేటాయించబడిన అభ్యర్థులు వారి బంధువులు కాదని పిహెచ్.డి ప్రవేశకమిటీ నిర్ధారించుకోవాలి.

4.7. పరిశోధక విద్యార్థి పిహెచ్.డి సిద్ధాంతవ్యాసం సమర్పించనప్పుడు గానీ, పిహెచ్.డి. విద్యార్థి నమోదు రద్దు అయినపుడుగానీ మాత్రమే పర్యవేక్షకుల వద్ద ఖాళీ ఏర్పడినట్లుగా భావించాలి.

## 4.8. పర్యవేక్షకుల మార్పు:

4.8.1. సాధారణంగా ఒకసారి కేటాయించబడి, అంగీకారం పొందిన పర్యవేక్షకుల్లో /సహ పర్యవేక్షకుల్లో మార్పు ఉండదు. అయితే అసాధారణ పరిస్థితిలో, అంటే అనుమతింపబడిన పర్యవేక్షకులు /సహపర్యవేక్షకులు మరిణించినా, లేదా అనారోగ్యానికి గురైనా గాని, ఇతర దేశాలకు వెళ్లడంవల్ల గానీ ఆరు (6) మాసాలకు మించి అందుబాటులో లేనపుడువాస్తవాలను నిర్ధారాంచుకున్న తర్వాత అనుమతించవచ్చు. ఈ విధమైన పర్యవేక్షకుల /సహపర్యవేక్షకుల మార్పు కొత్తపర్యవేక్షకుల /సహపర్యవేక్షకుల వద్ద ఖాళీ స్థానాలు అందుబాటులో ఉండడం పై ఆధారపడివుంటుంది. అలాగే ఈ మార్పుకు ఒక్కసారి మాత్రమే అనుమతిలభిస్తుంది. పర్యవేక్షకుల /సహపర్యవేక్షకుల మార్పుకు సంబంధించిన వినతులు అభ్యర్థి నుంచి తగిన రుజువులతో రావలసి ఉంటుంది. అభ్యర్థి కొత్త పర్యవేక్షకునివద్ద ఒక సంవత్సర కాలంపాటు పరిశోధన చేసిన తదుపరి మాత్రమే సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించవలసి ఉంటుంది.

4.8.2. విశ్వవిద్యాలయంలో / సంస్థలో పరిశోధన పర్యవేక్షకులు పదవీవిరమణ పొందినపుడు గానీ, వదిలి వెళ్లినపుడుగానీ వారికి కేటాయించిన అభ్యర్థులకు వారే పర్యవేక్షణ కొనసాంచడానికి అనుమతించటం జరుగుతుంది.

4.9. పదవీవిరమణ పొందిన పర్యవేక్షకులు: విశ్వవిద్యాలయం నుండి పదవీవిరమణ పొందిన పర్యవేక్షకులకు పరిశోధన ప్రాజెక్టులు ఉన్నట్లయితే, వారు పిహెచ్.డి. విద్యార్థులకు పదవీవిరమణ చేసిన తర్వాత అయిదు (5) సంవత్సరాల వరకు పర్యవేక్షకులుగా ఉండటానికి అనుమతింపబడతారు. పదవీ విరమణ పొందిన పర్యవేక్షకులు ఏకకాలంలో నలుగురు (4) విద్యార్థులకు మించకుండా పర్యవేక్షణనిస్తారు.

## 5. పిహెచ్.డి పరిశోధకులు– కేటగిరీలు

### 5.1. పూర్తికాలిక పిహెచ్.డి. విద్యార్థులు:

ఎ. పూర్తికాలికంగా నమోదు చేసుకున్న పిహెచ్.డి విద్యార్థులు కోర్సు కాల వ్యవధి మొత్తం పరిశోధనకే కేటాయించాలి. ప్రోగ్రాంలో కేటగిరి–1లో ప్రవేశం పొందిన అభ్యర్థులు తప్పనిసరిగా పూర్తికాలిక పరిశోధకులుగా పనిచేయాలి.

బి. పూర్తికాలిక పిహెచ్.డి కోర్సు చేసే విద్యార్థికి కోర్సు కాలవ్యవధి పీఠాధిపతి ప్రవేశ ఉత్తర్వు ఇచ్చిన తేదీ నుంచి కోర్సు వర్క్ తో కలిపి కనీసం మూడు (3) సంవత్సరాలు ఉంటుంది. గరిష్ఠంగా అయిదు (5) సంవత్సరాలు ఉంటుంది.

సి. పూర్తికాలిక పరిశోధక విద్యార్థి కోర్సు కాలవ్యవధిలో ఎటువంటి ఉద్యోగం చేయరాదు. అయితే, పరిశోధన/కన్సల్టెన్సీ పథకాల్లో పనిచేయడం ఉద్యోగం చేస్తున్నట్లుగా పరిగణించబడదు.

డి. ఏదైనా సంస్థలో ఉద్యోగం చేస్తున్న వారు పూర్తి కాలిక పిహెచ్.డి విద్యార్థులుగా చేరదలచుకుంటే, ప్రవేశం పొందుతున్న తరుణంలోనే సంస్థ యజమాని నుంచి పిహెచ్.డి కోర్సు పూర్తి చేయడానికి అవసరమైన సెలవు మంజూరు చేయడం జరుగుతుందని అనుమతి పత్రాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించవలసి ఉంటుంది.

ఇ. పూర్తికాలిక విద్యార్థులకు భోజనంతో సహా వసతి హాస్టల్ లో ఉన్న ఖాళీలను బట్టి గరిష్ఠంగా 5 సంవత్సరాలు కాని, పరిశోధన వ్యాసం సమర్పించే సమయం వరకూ కానీ (ఏది ముందయితే అది), సమకూర్చడం జరుగుతుంది. ఇందు నిమిత్తం ప్రతి ఆరు(6) మాసాలకు ఒకసారి విద్యార్థి ప్రగతి సంతృప్తికరంగా ఉన్నదని పర్యవేక్షకుల నుంచి, పీఠాధిపతి నుంచి ధ్రువపత్రాన్ని సమర్పించవలసి ఉంటుంది. విద్యార్థి వేతనం పొందుతున్న పొందుతున్న విద్యార్థులకు ఇంటి అద్దెభత్యం (HRA) చెల్లించబడదు.

**గమనిక**: పైన పేర్కొన్న విధంగా హాస్టల్ వసతి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పరిశోధన పర్యవేక్షకుల వద్ద పరిశోధన కొనసాగిస్తున్న వారికి మాత్రమే వసతి లభ్యతను బట్టి ఉంటుంది. వేరొక విశ్వవిద్యాలయంలోని పరిశోధక పర్యవేక్షకుడి పర్యవేక్షణలో పరిశోధన చేస్తున్నవారికి, సహపర్యవేక్షకుడు మొదటి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నప్పటికీ, హాస్టల్ సౌకర్యం ఉండదు.

### 5.2. అంశకాలిక పిహెచ్.డి పరిశోధకులు

ఎ. పిహెచ్.డి ప్రవేశానికి అర్హతపొంది, పూర్తికాలిక పరిశోధకులు కానివారు అంశకాలిక పరిశోధకులుగా పరిగణింపబడతారు.

బి. అంశకాలిక పరిశోధకులకు పిహెచ్.డి.కోర్సు కాలపరిమితి పీఠాధిపతి నుంచి ప్రవేశ పత్రం పొందిన రోజు నుంచి అయిదు (5) సంవత్సరాలు.

సి. అంశకాలిక పరిశోధకులు పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం తీసుకుంటున్నపుడే తమ యజమాని నుంచి అనుమతి పత్రాన్ని సమర్పించాలి.

డి. అంశకాలిక పరిశోధకులు ప్రవేశం తీసుకుంటున్నపుడే తప్పనిసరిగా కోర్సువర్క్ తరగతులకు హాజరుకావడానికి కోర్సువర్క్ తరగతులకు హాజరు కావడానికి వీలుగా కనీసం ఆరు (6) మాసాలపాటు సెలవు తీసుకుంటామని తమ హామీ పత్రాన్ని సమర్పించవలసి ఉంటుంది.

ఇ. అంశకాలిక పరిశోధకులు హాస్టల్ వసతికి అర్హులు కారు.

ఎఫ్. ఏ అభ్యర్థి అయినా తమ పరిశోధనను తగిన కారణం ఉన్నపుడు తమ పరిశోధన పూర్తికాలిక కోర్సును అంశకాలిక కోర్సుగా గాని, అంశకాలిక కోర్సును పూర్తికాలిక కోర్సుగా గాని పీఠాధిపతి అనుమతితో మార్చుకోవచ్చు. ఇలా మార్చుకున్న వారికి పిహెచ్.డి కాలవ్యవధి నాలుగు (4) సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. మరియు అలా మారిన వారికి హాస్టల్ సౌకర్యం ఉండదు.

జి. పిహెచ్.డిలో పూర్తికాలకంగా కానీ, అంశకాలికంగా గానీ చేరిన అభ్యర్థి కాలపరిమితిలోనా ఈ విశ్వవిద్యాలయంలో గానీ, మరే ఇతర విశ్వద్యాలయంలో గానీ ఏ విధమైన రెగ్యులర్ /దూరవిద్య కోర్సులో చేరకూడదు. అలా చేరిన పక్షంలో పిహెచ్.డి ప్రవేశం రద్దవుతుంది.

## 6. పిహెచ్.డి. కోర్సు వర్క్ – పరీక్ష

6.1. పిహెచ్.డి కోర్సులో నమోదు చేసుకున్న పూర్తికాలిక, అంశకాలిక విద్యార్థులు తమ తమ శాఖలలో ఒక సెమెస్టర్ కోర్సువర్క్ తరగతులకు హాజరుకాలసి ఉంటుంది. ఇది కేటగిరి–1, కేటగిరి–2 విద్యార్థులకు తప్పనిసరి. రెగ్యులర్ పద్ధతిలో ఎం.ఫిల్ డిగ్రీ పొందిన విద్యార్థులు పిహెచ్.డి కోర్సువర్క్ నుంచి, కోర్సువర్క్ పరీక్ష నుంచి మినహాయింపుకు అర్హులు.

6.2. పిహెచ్.డి కోర్సువర్క్ లో పరిశోధన సిద్ధాంతానికి సంబంధించిన రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కోదానికి 60 గంటల ప్రత్యక్ష బోధన ఉంటుంది.

పేపర్–1: పరిశోధన పద్ధతులు (4క్రెడిట్స్): ఒక శాఖలోని అభ్యర్థులకు అందరికీ ఒకే విధంగా ఉంటుంది. ఈ పేపర్ కు చెందిన పాఠ్యప్రణాళికలో క్వాంటిటేటివ్ పద్ధతులు (Quantitative methods) (పరిమాణాత్మక పద్ధతులు), కంప్యూటర్ అప్లికేషన్స్, పరిశోధన నైతికత, పరిశోధన విషయ సంబంధమైన పరిశోధన నైపుణ్యాలు /పద్ధతులు మొదలైనవి ఉంటాయి.

పేపర్–2: పరిశోధనాంశ విస్తృత అధ్యయనం (4 క్రెడిట్లు): ఈ పాఠ్య ప్రణాళికలో ఆయా ప్రత్యేక విస్తృత పరిశోధనాంశాలకు సంబంధించిన సమకాలీన భావనలు, ధోరణుల అధ్యయనం ఉంటుంది. ఈ విస్తృత అధ్యయనం 5 ప్రత్యేక అంశాలకు పరిమితమై ఉంటుంది. అభ్యర్థి పిహెచ్.డి కోర్స్ వర్క్ పేపర్లలో పరీక్షరాసి ఉత్తీర్ణతపొందాలి.

6.3. అంశకాలిక /పూర్తికాలిక అభ్యర్థులకు ప్రతి పేపర్లోను కనీసం 75 శాతం హాజరు ఉంటేనే పిహెచ్.డి కోర్సువర్క్ పరీక్షరాయడానికి అర్హులు.

6.4. విశ్వవిద్యాలయంలోని అన్ని శాఖలకు కోర్సువర్క్ పాఠ్యప్రణాళిక, ప్రశ్నపత్రాల నమూనా ఒకే విధంగా ఉంటుంది.

6.5. ప్రీ పిహెచ్.డి కోర్సువర్కు పరీక్షలు అన్ని సబ్జక్టులకు ఇంగ్లీషు మాధ్యమంలో ఉంటాయి. అయితే అధికారిక బోధన మాధ్యమం ఇంగ్లీషు కాకుండా మరో భాష అయితే ఆ భాషా మాధ్యమంలో పరీక్షలు రాయవచ్చు.

6.6. కోర్సువర్క్ పరీక్షలను మరియు మూల్యాంకనాన్ని విశ్వవిద్యాలయంలో ఆ సమయంలో పిజి కోర్సుల నిర్వహణ మరియు మూల్యాంకనలు నిర్వహిస్తున్న పద్ధతిలోనే నిర్వహించవలసి ఉంటుంది.

6.7. ఒక వేళ అభ్యర్థి వరుసగా రెండుసార్లు పిహెచ్.డి కోర్సు వర్క్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించని పక్షంలో పిహెచ్.డి ప్రవేశం రద్దు అవుతుంది. దీనికోసం, విద్యార్థి పిహెచ్.డిలో ప్రవేశం పొందిన తర్వాత విశ్వవిద్యాలయం నిర్వహించిన మొదటి రెండు పరీక్షలను పరిగణలోకి తీసుకుంటారు. అభ్యర్థి ఏ బ్యాచ్ లో పరిగణింపబడతారో ఆ బ్యాచ్ విద్యార్థులకు వరుసగా జరిగిన రెండు పరీక్షలు పరిగణిస్తారు.

## 7. ప్రగతి నివేధికలు

7.1 అభ్యర్థి కోర్సు వర్కును, పిహెచ్.డి కోర్సు వర్క్ పరీక్షను, పూర్తి చేసిన తర్వాత, ప్రతి ఆరు నెలలకు పరిశోధన పర్యవేక్షకుని ద్వారా పీఠాధిపతికి ప్రగతి నివేధికను సమర్పించాలి. ఈ నివేదికలో పూర్వం ఆ విషయంలో జరిగిన పరిశోధనల సమీక్ష, సేకరించిన సమాచారం, రూపొందించుకున్న విధానాలు, పరిశోధన ప్రగతి, చేసిన పని గురించిన చర్చ, కనుగొన్న విషయాలు మొ. ఉండాలి. అవసరమైనట్లయితే ఈ ప్రగతి నివేదికను పీఠాధిపతి పున:పరిశీలన కోసం శాఖకు పంపించవచ్చు.

7.2 అభ్యర్థి వరుసగా రెండుసార్లు అర్ధ సంవత్సర నివేదికలు సకాలంలో సమర్పించకపోయినా మరియు లేదా రెండు అర్ధ సంవత్సరాల కాలంలో అభ్యర్థి ప్రగతి సంతృప్తికరంగా లేకపోయినా సంబంధిత పరిశోధన పర్యవేక్షకునితో సంప్రదించి డిపార్టుమెంటు రిసెర్చి కమిటీ అభ్యర్థి ప్రవేశం రద్దు చేయమని పీఠాధిపతికి సిఫారసు చేయవచ్చు.

## 8. పరిశోధన సదస్సులో పత్రసమర్పణలు:

పిహెచ్.డి. కోర్సు కాలపరిమితిలో నమోదు చేసుకున్న అభ్యర్థి శాఖలో మూడు సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించాలి. మొదటి సదస్సు కోర్సువర్క్ పరీక్ష్ ఉత్తీర్ణులైన తర్వాత ఉంటుంది. దీనిని 'పరిశోధన రూపకల్పన' (Research Design Seminar) సదస్సుగా వ్యవహరిస్తారు. ఇందులో విద్యార్థి చేపట్టిన అంశానికి సంబంధించి జరిగిన పూర్వ పరిశోధనల సమీక్షను తన పరిశోధన ప్రణాళికను గురించి పత్ర సమర్పణ చేయ్యాలి. రెండవ సదస్సు 'పరిశోధన ప్రగతి సదస్సు' (Research Progress Seminar). దీనిలో అభ్యర్థి తన పరిశోధనలో ప్రగతికి సంబంధించి పత్ర సమర్పణ చేయాల్సి ఉంటుంది. చివరి సదస్సు 'సిద్ధాంత వ్యాస సమర్పణ పూర్వ సదస్సు' (Pre-sebmission Seminar). ఇది పరిశోధకుడు తన

సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి సిద్ధంగా ఉన్నపుడు జరుగుతుంది. ఇందులో తన సిద్ధాంత వ్యాసాన్ని సమగ్రంగా వివరించి, శ్రోతల స్పందనలు, వ్యాఖ్యలు, సూచనలు స్వీకరించి వీటిని సిద్ధాంత వ్యాసం తుదిప్రతిలో చేర్చవలసి ఉంటుంది. ఈ సదస్సులో పిహెచ్.డి సిద్ధాంత వ్యాసం ముసాయిదా ప్రతి అందుబాటులో ఉండాలి. ఈ సదస్సు సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి ముందు మూడు (3) మాసాలలోగా ఉంటుంది. పైన పేర్కొన్న అన్ని సదస్సుల ఫలితాలను, నిర్వహణను శాఖాధిపతి, పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షులు,, పరిశోధన వేక్షకులు ధ్రువీకరించవలసి ఉంటుంది. ఈ మూడు సదస్సులు పరిశోధన రూపకల్పన, పరిశోధన ప్రగతి, సిద్ధాంతవ్యాస సమర్పణ పూర్వ సదస్సు ధ్రువీకరణ పత్రాలను సిద్ధాంత వ్యాసం సమర్పించేటప్పుడు దానితో జతపరచాలి. ఒక్కొక్క సదస్సుకు మధ్య ఆరు (6) నెలల వ్యవధి తప్పనిసరిగా ఉండాలి. 'సిద్ధాంత వ్యాస సమర్పణ పూర్వ సదస్సు' (Pre-sebmission Seminar) తదుపరి సిద్ధాంత గ్రంథం సమర్పణకు 30 రోజుల వ్యవధి ఉండాలి.

## 9. పిహెచ్.డి. సిద్ధాంత వ్యాస శీర్షిక సవరణ:

పరిశోధన శీర్షిక మార్చుకోవడానికి పీఠాధిపతి అనుమతించవచ్చు. దీనికి పరిశోధన విద్యార్థి అభ్యర్ధనను పర్యవేక్షకులు సంబంధితశాఖ పరిశోధన కమిటీ తగిన కారణాలతో సిఫారసు చేయవలసి ఉంటుంది. అయితే, ఇటువంటి సవరణను ఒక సారి మాత్రమే అనుమతించడం జరుగుతుంది. ఈ సవరణ పరిశోధన ప్రగతి సదస్సు కంటె ముందుగానే జరగాలి.

9.2 సిద్ధాంత వ్యాసం శీర్షిక మార్చుకోవాలనుకునే విద్యార్థి దీనికోసం నిర్దేశిత రుసుమును చెల్లించవలసి ఉంటుంది.

## 10. పరిశోధన కాలపరిమితి పొడిగింపు:

10.1 పిహెచ్.డి విద్యార్థి తన రిజిస్ట్రేషన్ కాలవ్యవధిని పొడిగించవలసిందిగా అభ్యర్థించవచ్చు. ఈ పొడిగింపుకు ఒక్కొక్క సంవత్సరం చొప్పున గరిష్ఠంగా రెండు పొడిగింపులు (రెండు సంవత్సరాలు) వరకు అవకాశం ఉంటుంది. ఇందుకోసం ఆ అభ్యర్థి నిరంతర పరిశోధనలో నిమగ్నమై ఉన్నారని, గత సంవత్సరాలలో వారి పరిశోధన ప్రగతి సంతృప్తికరంగా ఉందని పర్యవేక్షకులు సిఫారసు చేయాలి. అంతేగాక గ్రంథాలయం, శాఖ /కళాశాల, హాస్టల్ లో విద్యార్థికి బకాయిలులేవని సంబంధిత అధికారులు ధ్రువీకరించాలి.

10.2 పొడిగింపును కోరే విద్యార్థి లిఖితపూర్వకంగా తన అభ్యర్థనను అంతవరకు జరిగిన పరిశోధన ప్రగతి నివేదికను, నిర్ధారిత రుసుముతో సహా పీఠాధిపతికి సమర్పించాలి. దీనినిపర్యవేక్షకులు, శాఖాధిపతి, పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షులు సిఫారసు చేయాలి. ఈ అభ్యర్థన కాలపరిమితి ముగియడానికి రెండు నెలల ముందే సమర్పించాలి లేని పక్షంలో అభ్యర్థనను నిరాకరించవచ్చు.

10.3. పూర్తికాలిక /అంశకాలిక పిహెచ్.డి పరిశోధకుల రిజిస్ట్రేషన్ ఆరు (6) సంవత్సరాలు ముగిసిన తర్వాత రద్దవుతుంది.

10.4. రీ-రిజిస్ట్రేషన్ 6 సంవత్సరాలుగా మార్పు. రీ-రిజిస్ట్రేషన్ ఫీజును రూ.3,000/-లు, ఆ విద్యా సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లింపు చేయవలసివుంటుంది.

10.5. మహిళ అభ్యర్థులు /దివ్యాంగులు (40% కంటే ఎక్కువ వైకల్యం) సిద్ధాంత గ్రంథం సమర్పించడానికి ఎం.ఫిల్ ఒక సంవత్సరం, పిహెచ్.డి. 2 సంవత్సరాలు అదనంగా సడలింపు.

## 11. కనిష్ఠంగా ప్రచురించవలసిన పరిశోధన పత్రాలు:

పిహెచ్.డి. అభ్యర్థి సిద్ధాంతవ్యాసం సమర్పించే ముందు దానికి సంబంధించిన కనీసం రెండు పరిశోధన పత్రాలను గుర్తింపు పొందిన /ప్రామాణిక పరిశోధన జర్నల్స్ లో ప్రచురించాలి. ఈ ప్రచురణ ప్రతులను పరీక్షకులకు రుజువుగా సమర్పించాలి. మరియు వీటిని సిద్ధాంత వ్యాసంలో అనుబంధంలో చేర్చవలసి ఉంటుంది.

## 12. పిహెచ్.డి ప్రవేశం / నమోదు రద్దు:

12.1. అభ్యర్థి ప్రవేశ ఉత్తర్వలో పేర్కొన్న షరతులన్నిటినీ సకాలంలో సంతృప్తిపరచకపోతే, పీఠాధిపతి ఆ అభ్యర్థి ప్రవేశాన్ని రద్దు చేయవచ్చు.

12.2. కింద తెలిపినా ఒకటి లేదా అంతకు ఎక్కువ కారణాలతో పరిశోధన పర్యవేక్షకులు గాని, శాఖాధిపతిగాని అభ్యర్థి ప్రవేశాన్ని రద్దు చేయమని పీఠాధిపతికి సిఫారసు చేయవచ్చు.

ఎ) వరుసగా రెండు అర్ధ సంవత్సర ప్రగతి నివేదికల్లోనూ అభ్యర్థి పరిశోధన ప్రగతి సంతృప్తికరంగా లేనపుడు, లేదా అసలు వరుసగా రెండు నివేదికలు సమర్పించనపుడు.

బి) అభ్యర్థి తన పరిశోధనను మానివేసినపుడు మరియు /లేదా పీఠాధిపతి అనుమతిని లిఖితపూర్వకంగా తీసుకోకుండా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నపుడు, లేదా పీఠాధిపతి రాతపూర్వక అనుమతి లేకుండా ఉద్యోగంలో చేరినపుడు.

సి) అభ్యర్థి విశ్వవిద్యాలయంలో గానీ, బయటగానీ అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్లు రుజువయితే, అటువంటి అభ్యర్థి ప్రవేశాన్ని విశ్వవిద్యాలయం రద్దు చేయవచ్చు.

డి) అభ్యర్థి పరిశోధనలో అనుచిత అక్రమ పద్ధతులకు, గ్రంథచౌర్యానికి పాల్పడినట్లు రుజువైన పక్షంలో, అప్పటికే అతని పరీక్ష ఫలితం ప్రకటింపబడినప్పటికీ, పరీక్షల నియంత్రణాధికారి దాన్ని నిలిపివేయచ్చు లేదా రద్దు చేయవచ్చు.

## 13. పిహెచ్.డి సిద్ధాంత వ్యాస సమర్పణ:

ఎ) పూర్తికాలిక పరిశోధకుడు ప్రవేశం పొందిన మూడు సంవత్సరాలకు, అంశకాలిక పరిశోధకుడు ప్రవేశం పొందిన నాలుగు సంవత్సరాలకు తమ సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి అర్హులు.

ఎ.1). ఎం.ఫిల్ ఉన్నట్లయితే ఒక సంవత్సరం ముందుగా సిద్ధాంత గ్రంథం సమర్పించవచ్చు.

బి) పిహెచ్.డి ప్రవేశ నమోదు కాల వ్యవధి అయిపోయిన /రద్దు అయిన అభ్యర్థి సిద్ధాంత వ్యాసం సమర్పించడానికి అర్హులు కారు, అయితేఅకడమిక్ సెనెట్ స్థాయి సంఘం అనుమతించినట్లయితే సిద్ధాంతవ్యాసం సమర్పించవచ్చు.

సి) పరిశోధక విద్యార్థి తన సిద్ధాంత వ్యాసాన్ని ఈ ప్రక్రియకోసం విశ్వవిద్యాలయం నిర్దేశించిన అన్ని నిబంధనలనూ పాటిస్తూ, అవసరమైన అన్ని పత్రాలను, నో డ్యూస్ సర్టిఫికెట్ నూ దానికి జతపరచి పరీక్షల నియంత్రణాధికారికి సమర్పించవలసి ఉంటుంది.

డి) పరిశోధన పర్యవేక్షకులు సిద్ధాంత వ్యాస సారాంశాన్ని (synopsis) 6 ప్రతులతో పాటు, పరిశోధన సంబంధిత అంశానికి చెందిన 12 మంది నిపుణుల జాబితా (10 ప్రతులను)'రహస్యం' (confidential) అని రాసిన కవరులో పెట్టి పాఠ్యనిర్ణాయక మండలి అధ్యక్షుడికి సిద్ధాంత వ్యాసం సమర్పణకు కనీసం 3 నెలల ముందు సమర్పించాలి. పాఠ్యనిర్ణయక మండలి అధ్యక్షులు, మండలి సభ్యులతో చర్చించి, వారి ఆమోదంతో నిపుణుల పేర్లను ఖరారు చేస్తారు. సూచించిన 12 మంది నిపుణులలో 9 మంది తెలంగాణ రాష్ట్రానికి బయటివారై ఉండాలి. ఒక సంస్థ నుంచి ఒకరిని మాత్రమే సూచించాలి. నిపుణుల జాబితాలో వారి పేర్లతో పాటు వారి పూర్తి చిరునామా, ఇ.మెయిల్ ఐ.డి., టెలిఫోన్ నెంబర్లను ఇవ్వాలి.

ఇ) పాఠ్య నిర్ణాయక సంఘం అధ్యక్షుడు ఆమోదించిన 12 మంది నిపుణుల పేర్లున్న జాబితాను సిద్ధాంత వ్యాస సారంశం 6 ప్రతులతో పాటు తదుపరి చర్యకోసం పరీక్షల నియంత్రణాధికారికి 15 రోజుల్లోగా పంపవలసి ఉంటుంది. ఈ నిపుణు జాబితాలో అదే విశ్వవిద్యాలయంలో పర్యవేక్షకులుగా గుర్తింపు పొందిన అధ్యాపకులుగానీ, అభ్యర్థి బంధువులుగాని ఉండే కూడదు. నిపుణుల పేర్లు ఆమోదం పొందిన తర్వాత 6 నెలల్లోగా అభ్యర్థి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించకపోతే, ఆ జాబితా రద్దవుతుంది. మళ్ళీ కొత్తగా నిపుణుల జాబితాను రూపొందించవలసి ఉంటుంది.

## 14. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం మూల్యాంకన/ ఫలితాన్ని నిర్ణయించడం

ఎ) ఉపాధ్యక్షుల వారు ఎంపిక చేసిన, ఆ విశ్వవిద్యాలయానికి చెందని ముగ్గురు నిపుణులు సిద్ధాంత వ్యాసాన్ని మూల్యాంకన చేసి ఫలిత నిర్ణయం చేస్తారు.

బి) పరీక్షల నియంత్రణాధికారి నిపుణులకు వారి నియామకాన్ని తెలియజేస్తూ, సిద్ధాంతవ్యాస సారాంశాన్ని పంపి, నిపుణులుగా వ్యవహరించడానికి వారి అనుమతి కోరతారు. వారి అనుమతి మేరకు సిద్ధాంత గ్రంథాన్ని సంబంధిత నిపుణులకు పంపుతూ, నిర్దేశిత నమూనాలో వారి నిర్ణయాన్ని (report) పంపమని కోరతారు.

సి) నిపుణుల నుంచి మూడు (3) నివేదికలు అందిన తదుపరి పిహెచ్.డి. డిగ్రీ అవార్డు చేయడానికి ముందు మౌఖిక పరీక్ష (Viva Voce) జరపడానికి దిగువ పేర్కొన్న సూచనలు పాటించవలసి ఉంటుంది.

i) ముగ్గురు నిపుణుల నివేదికల్లోనూ సిద్ధాంత వ్యాసాన్ని యథాతథంగా ఆమోదించవచ్చు అనే సిఫారసు ఉన్నట్లయితే పరిశోధకుడికి మౌఖిక పరీక్షకు ఆమోదం లభిస్తుంది.

ii) ముగ్గురిలో ఒకరు లేదా ఇద్దరు సవరణలు సూచించిన పక్షంలో సవరణ చేసిన తర్వాత మళ్ళీ ఆ ముగ్గురికే సిద్ధాంత వ్యాసం పంపవలసి ఉంటుంది.

iii) ముగ్గురిలో ఒక నిపుణుడు సిద్ధాంత వ్యాసాన్ని తిరస్కరించిన పక్షంలో ఆమోదం పొందిన 12 మంది నుపుణుల్లో మరొకరికి సిద్ధాంత వ్యాసాన్ని పంపడం జరుగుతుంది. ఈ నిపుణుడు కూడా తిరస్కరిస్తే, సిద్ధాంత వ్యాసం తిరస్కరించబడి పిహెచ్.డి నమోదు రద్దు అవుతుంది.

iv) ఇద్దు లేదా మొత్తం ముగ్గురు పరీక్షకులు తిరస్కరించిన పక్షంలో సిద్ధాంత వ్యాసం తిరస్కరించబడి వారి పిహెచ్.డి నమోదు కూడా రద్దు అవుతుంది.

డి) సిద్ధాంత వ్యాసం సమర్పించిన నాటి నుంచి మూడు నెలల్లోగా ఏ నిపుణుడి నుంచి అయినా నివేదిక అందని పక్షంలో, సిద్ధాంత వ్యాసాన్ని, అదే పరీక్షకుల జాబితాలోని మరొకరికి పంపడం జరుగుతుంది.

ఇ) నిపుణులు స్వల్ప మార్పులను సూచించిన పక్షంలో ఈ విషయాన్ని పరీక్షల నియంత్రణాధికారి మౌఖిక పరీక్షకు ముందే పర్యవేక్షకుడికి తెలియజేయాలి. ఈ సవరణలను సిద్ధాంత వ్యాసంలో చేర్చి, ఈ సవరణలు, చేర్పుల పట్టికను సిద్ధాంత వ్యాసానికి అనుబంధంగా చేర్చి, మౌఖిక పరీక్ష సమయంలో నిపుణులకు చూపించవలసి ఉంటుంది.

## 15. పిహెచ్.డి. మౌఖిక పరీక్ష:

15.1. సిద్ధాంత వ్యాసం పిహెచ్.డి డిగ్రీ అవార్డుకు అర్హమని ముగ్గురు నిపుణులు (adjudicators) సిఫారసు చేసిన తరువాత మౌఖిక పరీక్ష నిర్వహించబడుతుంది. పరీక్షల నియంత్రణాధికారి, నిపుణుల మండలిని ఏర్పాటు చేసి, మౌఖిక పరీక్ష నిర్వహించవలసిందిగా పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడిని కోరతారు.

15.2. పిహెచ్.డి మౌఖిక పరీక్ష సంబంధిత శాఖలో నిపుణుల మండలిచే నిర్వహించబడుతుంది. ఇందులో ఉండవలసిన అయిదుగురు సభ్యులు.

ఎ) పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడు

బి) శాఖాధిపతి

సి) సిద్ధాంత గ్రంథ విషయంలో నిపుణులైన, అదేశాఖలో పనిచేస్తున్న గుర్తింపు పొందిన పర్యవేక్షకులలో పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షుడు సూచించిన నలుగురు పర్యవేక్షకులలో ఉపాధ్యక్షులు ఎంపిక చేసిన ఇద్దరు.

డి) విద్యార్థి పరిశోధన పర్యవేక్షకులు. వీరే మౌఖిక పరీక్షకు సమన్వయ కర్తగా వ్యవహరిస్తారు అయితే విశ్వవిద్యాలయాలు పైన పేర్కొన్న విధంగా కాకుండా, వారి వారి నియమ నిబంధనల ననుసరించి పరీక్షకుల (నిపుణుల) మండలిని ఏర్పాటు చేసుకోవచ్చు.

15.3 మౌఖిక పరీక్షకుల మండలిలో చేర్చడానికి అర్హులైన అధ్యాపకులు శాఖలో లేనట్లయితే బయటి నుంచి ఒక నిపుణుడిని ఆహ్వానించవచ్చు.

15.4 మౌఖిక పరీక్ష నిర్వహణకు నిపుణుల మండలిని ఏర్పరిచిన తర్వాత పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడు రెండు సిద్ధాంత వ్యాస ప్రతులకు తెప్పించి, మౌఖిక పరీక్ష నిర్వహించడానికి నిపుణులకు అందుబాటులో ఉంచాలి.

15.5 మౌఖిక పరీక్షకు శాఖలోని ఇతర పరిశోధకులు, విద్యార్థులు, అధ్యాపకులు హాజరుకావచ్చు. ఆ శాఖకు చెందిన పాఠ్య ప్రణాళికామండలి అధ్యక్షుడు మౌఖిక పరీక్షకు వారం రోజుల ముందుగా మౌఖిక పరీక్ష తేదీ, సమయం నోటీసు బోర్డులో ప్రకటిస్తారు.

15.6 మౌఖిక పరీక్ష నిర్వహించే నిపుణుల మండలి పిహెచ్.డి. డిగ్రీని ప్రదానం చేయమని సిఫారసు చేయవచ్చు లేదా తగిన కారణాలు చూపుతూ మరోసారి మౌఖిక పరీక్ష నిర్వహించాలని కూడా సిఫారసు చేయవచ్చు. రెండోసారి నిర్వహించే మౌఖిక పరీక్షను అదే నిపుణుల మండలి మొదటి మౌఖిక పరీక్ష జరిగిన తేదీ నుంచి రెండు నెలలు తర్వాత, ఆరు నెలలలోపు నిర్వహించవలసి ఉంటుంది. సంబంధిత శాఖకు చెందిన పీఠాధిపతి ఈ రెండో పరీక్షలో పాల్గొని తన అభిప్రాయాలను నేరుగా ఉపాధ్యక్షులకు పంపుతారు.

## 16. పిహెచ్.డి ఫలితాల ప్రకటన

16.1. మౌఖిక పరీక్ష పూర్తవగానే, మౌఖిక పరీక్ష పరీక్షకులు నివేదిక, నిపుణుల నివేదికతోపాటు వెంటనే ‘రహస్యం’ అని రాసిన కవరులో పెట్టి పరీక్షల నియంత్రణాధికారికి పంపాలి.

16.2. మౌఖిక పరీక్ష ముగిసిన తరువాత, అందులో ప్రస్తావించిన సవరణలు కూడా సిద్ధాంత గ్రంథంలో చేర్చిన తర్వాత అభ్యర్థి రెండు హార్డబౌండు కాపీలు, 2 సి.డి. ల రూపంలో రెండు కాపీలు సమర్పించవలసి ఉంటుంది. ఈ హార్డ్ బౌండు సిద్ధాంత గ్రంథాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా విశ్వవిద్యాలం గ్రంథాలయంలో ఒక ప్రతి, శాఖకు చెందిన సెమినార్ గ్రంథాలయంలో మరో ప్రతి ఉంచాలి. సిద్ధాంత వ్యాస సి.డి.ని పిహెచ్.డి ప్రకటించిన 30 రోజుల్లోగా న్యూఢిల్లీలోని యు.జి.సి కార్యాలయానికి పంపాలి. దానితో యు.జి.సి వారు ఇన్ ఫ్లిబ్ నెట్ ద్వారా అన్ని విశ్వవిద్యాలయాలకు, సంస్థలకు అందుబాటులోకి తెస్తారు. మరో సి.డి. ప్రతి ద్వారా విశ్వవిద్యాలంయ వెబ్ సైట్ లో సిద్ధాంత

గ్రంథాన్ని ప్రచిస్తారు. ఈ విధంగా అభ్యర్థి రెండు హార్డ్ బౌండ్ ప్రతులను, రెండు సి.డి.లను సమర్పించిన అనంతరమే పరీక్షల నియంత్రణాధికారి పిహెచ్.డి డిగ్రీ ప్రదానం చేస్తున్నట్టు ప్రకటన విడుదల చేస్తారు.

**గమనిక:** పైన పేర్కొన్న నియమ నిబంధనలలో పేర్కొనబడని, మిగిలిన విషయాలను సంబంధిత విశ్వవిద్యాలయం స్థాయి సంఘానికి నివేదించాల్సి ఉంటుంది. ఆయా విషయాలలో స్థాయి సంఘానిదే తుది నిర్ణయం.